CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 101 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | బుధవారం 17 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :101 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | WED 17 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నాం

- 18 నెలలుగా ఏపీలో మ్యాజిక్ జరుగుతోంది... ఆ రహస్యం ఏంటని సీఎంలు అడుగుతున్నారు: మంత్రి నారా లోకేశ్
- భోగాపురం వద్ద జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు
- ప్రపంచ ఏవియేషన్ వర్క్ ఫోర్స్‌లో 25% తెలుగువారే ఉండాలన్నదే లక్ష్యం
- విజన్ ఉన్న నేతలను విజన్ లేనివారు ఎగతాళి చేస్తారన్న లోకేష్
- ఉచితంగా 136 ఎకరాలు అందించిన మాన్సాస్ ట్రస్ట్




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఒక చారిత్రక ఘట్టానికి అంకురార్పణ జరిగిందని, భోగాపురం సమీపంలో ఏర్పాటు కానున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలవనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచ సివిల్ ఏవియేషన్ రంగంలోని వర్క్ ఫోర్స్‌లో 25 శాతం తెలుగువారు ఉండాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో, మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో జీఎంఆర్ సంస్థ ఏర్పాటు చేయనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మంత్రి లోకేశ్ సమక్షంలో జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీలో 18 నెలలుగా ఏదో మ్యాజిక్ జరుగుతోందని, దాని రహస్యం ఏంటని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అడుగుతున్నారు. వారికి నేను చెప్పిన సమాధానం ఒక్కటే. మా దగ్గర మిస్సైల్స్, జీపీఎస్ ఉన్నాయి. అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు వంటి అనుభవజ్ఞులైన పెద్దలు మాకు జీపీఎస్‌లా మార్గనిర్దేశం చేస్తుంటే,

వివరాలు 2లో..

ఆమె గట్టిగా స్పందించడంతో

# వెనక్కి తగ్గారు

- ఎన్టీఆర్ భవన్ లో చంద్రబాబు ఇష్టాగోష్టి
- న్యాయస్థానాల పట్ల జగన్‌కు గౌరవం లేదని విమర్శలు
- పీపీపీ విధానంపై కేంద్రమంత్రిని వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించారని ఆరోపణ
- రెండు రోజుల్లో టీడీపీ జిల్లా అధ్యక్షుల నియామకం
- పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని 30 శాతానికి పెంచుతామని వెల్లడి
- పనిచేయని కమిటీలపై ప్రతి మూడు నెలలకు సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు న్యాయస్థానాల పట్ల ఏమాత్రం గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు

వివరాలు 2లో..

600 బిలియన్ డాలర్ల సంపదతో ఎలాన్ మస్క్

# సరికొత్త చరిత్ర



- 600 బిలియన్ డాలర్ల సంపద సాధించిన తొలి వ్యక్తిగా ఎలాన్ మస్క్
- స్పేస్‌ఎక్స్ పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలతో భారీగా పెరిగిన సంపద
- టెస్లా షేర్ల పెరుగుదల, ఎక్స్‌ఏఐ వెంచర్ కూడా కారణం
- చరిత్రలోనే అత్యంత సంపన్నుడిగా మస్క్ రికార్డు

వివరాలు 2లో..

ఉపాధి హక్కును బలహీనపరుస్తున్నారు...

# కేంద్రం బిల్లును వెనక్కి తీసుకోవాలి



- ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం కొత్త బిల్లు
- లోక్‌సభలో బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ప్రియాంక గాంధీ
- కొత్త చట్టంతో ఉపాధి హక్కు బలహీనపడుతుందని ఆందోళన

వివరాలు 2లో..

పరకామణిలో యంత్రాలు, ఏఐ వాడండి..

# టీటీడీకి హైకోర్టు కీలక సూచన

- పరకామణి చోరీ కేసుపై హైకోర్టులో విచారణ
- ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయమన్న హైకోర్టు
- కానుకల లెక్కింపులో యంత్రాలు, ఏఐ వాడాలని సూచన
- లెక్కింపులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వద్దని స్పష్టీకరణ




వివరాలు 2లో..

# మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు



- గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- రాహుల్ గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు మోదీకి నచ్చవని వ్యాఖ్య
- ఈ పథకాన్ని బలహీనపరచాలని పదేళ్లుగా చూస్తున్నారని ఆరోపణ

వివరాలు 2లో..

# ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు... ఇది చారిత్రాత్మకం

- ఖరీఫ్ సీజన్‌లో రికార్డు స్థాయిలో 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా అభివర్ణించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి రూ. 5,682 కోట్లు జమ చేసినట్టు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు ప్రభుత్వ విజ్ఞప్తి

వివరాలు 2లో..



# కొత్త కానిస్టేబుళ్లకు అపాయింట్ మెంట్ లెటర్స్ అందజేసిన చంద్రబాబు, పవన్

- మంగళగిరిలో 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు
- కేసులను అధిగమించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి
- వివేకా హత్య కేసును ప్రస్తావిస్తూ పోలీసుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు
- ఈ నెల 22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం



వివరాలు 2లో..

ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు...

# పూర్తి టర్మ్ నేనే సీఎం



- ఐదేళ్ల పాటు తానే సీఎంగా కొనసాగుతానని అసెంబ్లీలో స్పష్టం చేసిన సిద్ధరామయ్య
- డీకే శివకుమార్‌తో అధికార మార్పిడి ఉందన్న ఊహాగానాలకు తెరదించే ప్రయత్నం
- ప్రతిపక్ష నేత అశోక్‌తో వాగ్వాదం సందర్భంగా కీలక వ్యాఖ్యలు
- తనకు 140 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు ఉందని వెల్లడి
- బీజేపీ ఎప్పుడూ సొంతంగా అధికారంలోకి రాలేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు

వివరాలు 2లో..

స్వయంగా కారు నడుపుతూ మోదీని

# మ్యూజియంకు తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు

- జోర్డాన్‌లో రెండు రోజుల పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ
- మోదీకి విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన జోర్డాన్ యువరాజు
- ఇరు దేశాల మధ్య 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యంగా చర్చలు
- పర్యటన ముగియడంతో ఇథియోపియాకు బయల్దేరి వెళ్లిన ప్రధాని
- భారత ప్రధానికి అడిస్ అబాబాలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు



**పెన్ పవర్ డెస్క్:**భారత ప్రధాని నరేంద్ర మోదీ తన రెండు రోజుల జోర్డాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నారు. మంగళవారం ఆయన తదుపరి విడత పర్యటనలో భాగంగా ఇథియోపియాకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా జోర్డాన్ యువరాజు అల్-హుస్సేన్ బిన్ అబ్దుల్లా-2 ప్రత్యేక గౌరవ సూచకంగా విమానాశ్రయానికి వచ్చి

వివరాలు 2లో..




## చంద్రబాబు నిర్ణయాలను తమ్ముళ్లే తప్పుపడుతున్నారా?

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నాటి నుంచి 2025 వరకూ ఏ మాత్రం రాజకీయంగా మారలేదు. ఆయన రాజకీయ నిర్ణయాలను వేగంగా తీసుకోలేకపోతున్నారని సొంత పార్టీ నేతలే అంటుంటారు. వేగంగా నిర్ణయాలు తీసుకోకపోవడం ఒకరకంగా చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. అలాగే అనేక సార్లు టీడీపీ ఓటమి పాలయింది. అయినా సరే చంద్రబాబు నాయుడు వ్యవహారశైలిలో మార్పు రాలేదు. గతంలో తక్కువ నియోజకవర్గాలు ఉన్నప్పుడు అదే తీరు. ఇప్పుడు 98 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చినప్పటికీ అదే రకంగా వ్యవహరిస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. చంద్రబాబు నాయుడు స్వతహాగా పార్టీ పరంగా క్విక్ డెసిషన్ తీసుకోలేరు. ఇందుకు ఉదాహరణ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్సెస్ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మధ్య చిచ్చు చల్లారలేదు. ఎన్ని సార్లు వార్నింగ్ లు ఇచ్చినా తిరువూరు పంచాయతీకి తెరపడలేదు. తాజాగా వరుస పోస్టులతో ఎంపీ వర్గానికి ఎమ్మెల్యే కొలికపూడి నిద్రలేకుండా చేస్తున్నారు. ఇటీవల కొలికపూడి ఓ మహిళతో ఉన్న ఫోటోను టిడిపి నేతలు విడుదల చేయడం టిడిపి సోషల్ మీడియా గ్రూపుల్లో చక్కర్లు కొట్టింది. కౌంటర్ గా ఇద్దరు నేతల ఫోటోలను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పోస్టు చేశారరు. తిరువూరుకు చెందిన బుడ్డయ్య , చెరుకూరి రాజేశ్వరరావులు మహిళలతో ఉన్న ఫోటోలను విడుదల చేసిన కొలికపూడి రాజేశ్వరరావు ఇల్లు కూడా చూస్తారా...? అంటూ పోస్టులు పెట్టారు. దీంతో కొలికపూడి పై ఎంపీ చిన్ని వర్గం రగిలిపోతుంది. ఏఐ ఫోటోలు విడుదల చేశారంటూ ఎంపీ కేశినేని చిన్ని వర్గం మండిపడుతుంది.

**వైసీపీ నేతలను తెచ్చుకుని...**

మరొకవైపు నెల్లూరుతో పాటు మిగిలిన ప్రాంతాల్లో వైసీపీ నేతలను పార్టీలో చేర్చుకోవడంపై కూడా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది కాలం కూడా లేని పదవుల కోసం ఇతర పార్టీల నుంచి నేతలను తీసుకు వచ్చి అప్పటి వరకూ పనిచేసిన వారికి ఇబ్బందులు పెడతారా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. గతంలో వైఎస్ జగన్ కూడా ఇలాగే చేసి సొంత పార్టీ క్యాడర్ నుంచి అసంతృప్తిని ఎదుర్కొన్నారు. ఆ విషయాన్ని గుర్తు చేస్తూ కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ సమయంలో వైసీపీ నుంచి నేతలను అరువు తెచ్చుకుని తమపై రుద్దుతారా? అని నెట్టింట తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద నాటికి.. నేటికి చంద్రబాబు రాజకీయ నిర్ణయాల్లో మాత్రం మార్పు లేదన్నది పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట.

## స్వయంగా కారు నడుపుతూ మోదీని మ్యూజియంకు తీసుకెళ్లిన జోర్డాన్ యువరాజు

- మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీకి స్వయంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు, జోర్డాన్ యువరాజు స్వయంగా కారు నడుపుతూ ప్రధాని మోదీని అమ్మాన్‌లోని జోర్డాన్ మ్యూజియానికి తీసుకెళ్లడం విశేషం. అక్కడ యువరాణి సుమయా బింట్ ఎల్ హసన్ వారికి మ్యూజియం విశేషాలను వివరించారు. భారత్-జోర్డాన్ బిజినెస్ ఫోరంలోనూ ప్రధాని పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సందర్భంగా మోదీ ప్రతిపాదించారు. భారత్ యూపీఐ తో జోర్డాన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనం, సాంస్కృతిక రంగం, నీటి నిర్వహణ వంటి పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందాలు కుదిరాయి.జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా బయల్దేరారు. ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ ఆహ్వానం మేరకు మోదీ అక్కడ పర్యటిస్తున్నారు. భారత్ అధ్యక్షతన జీ20 కూటమిలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించిన తర్వాత జరుగుతున్న ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఇథియోపియా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

### ప్రజలు నన్ను ఐదేళ్లకు ఎన్నుకున్నారు...
## పూర్తి టర్మ్ నేనే సీఎం

- మొదటి పేజి తరువాయి

తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం నాడు శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం.మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజకవర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ.. అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో 'అగ్గి' ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు.తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు.ఈ క్రమంలో అశోక్ సూటిగా.. "మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా?" అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, "వినండి.. ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను" అని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు. హోంమంత్రి పరమేశ్వర జోక్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రే స్వయంగా చెప్పిన తర్వాత దీనిపై చర్చ అనవసరమన్నారు. దీంతో సిద్ధరామయ్య మరింత ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ, "మా ప్రభుత్వం స్థిరంగా ఉంది. 2023లో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు, 2028లోనూ మేమే మళ్లీ అధికారంలోకి వస్తాం" అని అన్నారు.బీజేపీపై విమర్శలు ఎక్కుపెడుతూ, "మీరు రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. ఎప్పుడైనా సొంత మెజారిటీతో వచ్చారా? 'ఆపరేషన్ లోటస్' ద్వారా దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారు తప్ప, ప్రజలు మిమ్మల్ని ఎన్నడూ పూర్తిస్థాయిలో ఆశీర్వదించలేదు" అని విమర్శించారు. అసూయ, అసహనంతోనే బీజేపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని, తమ పార్టీలో అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని సిద్ధరామయ్య పేర్కొన్నారు.

# ఏపీ అభివృద్ధికి మిస్సైల్స్, జీపీఎస్‌గా పనిచేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

రామ్మోహన్ నాయుడు, అదితి గజపతిరాజు వంటి యువ నాయకులం మిస్సైల్స్‌లా దూసుకుపోతున్నాం. మేం చరిత్ర సృష్టిస్తున్నాం" అని అన్నారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని తెలిపారు.

**ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ జీఎంఆర్ అధినేత**

జీఎంఆర్ సంస్థల అధినేతను 'ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ'గా అభివర్ణించిన లోకేశ్, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు కొందరు ఎగతాళి చేశారు. కానీ చంద్రబాబు గారి దూరదృష్టి వల్లే నేడు హైదరాబాద్‌కు రెండో విమానాశ్రయం అవసరం లేకుండా పోయింది. ఆ ఎయిర్‌పోర్ట్ తెలంగాణ జీడీపీలో 12 శాతం వాటాను అందిస్తోంది. విజన్ ఉన్న నాయకులను, విజన్ లేని వారు ఎప్పుడూ ఎగతాళి చేస్తారు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**మాన్సాస్ ట్రస్ట్ గొప్ప మనసు**

ఈ ప్రాజెక్టుకు మాన్సాస్ ట్రస్ట్ ఉచితంగా భూమిని అందించడాన్ని లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాన్సాస్ భూముల మ్యాప్‌తో ముందుకు వచ్చారు. ప్రపంచ స్థాయి సంస్థ వస్తే ఉచితంగా భూమి ఇస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం రూపాయి అయినా తీసుకోవాలని నేను సూచించినా, వారు అంగీకరించలేదు. తమ రక్తంలోనే ఏవియేషన్ ఉందని, సంస్థకు మాన్సాస్ పేరు పెడితే చాలని గొప్ప మనసు చాటుకున్నారు. పూసపాటి వంశీయులు వేలాది ఎకరాలను ప్రజల కోసం దానం చేసిన గొప్ప చరిత్ర వారిది" అని అశోక్ గజపతిరాజు, అదితిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**క్లస్టర్ విధానంతో 20 లక్షల ఉద్యోగాలు**

కూటమి ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' విధానంతో పనిచేస్తుందని లోకేశ్ పునరుద్ఘాటించారు. "చైనా తరహాలో క్లస్టర్ ఆధారిత అభివృద్ధి నమూనాను ఏపీలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 20కి పైగా క్లస్టర్లను అభివృద్ధి చేసి, విద్యను పరిశ్రమలతో అనుసంధానిస్తాం. తద్వారా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం" అని వివరించారు.

99 పైసలకే భూములు ఇవ్వడం వల్లే విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు వచ్చాయని, రాబోయే 100 రోజుల్లో మరో రెండు పెద్ద ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. ఈ ఏవియేషన్ ఎడ్యుసిటీని కేవలం 12 నెలల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పి. అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హక్కును బలహీనపరుస్తున్నారు...
## కేంద్రం బిల్లును వెనక్కి తీసుకోవాలి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభలో 'వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025'ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లోక్‌సభలో రూల్ 72(1) కింద ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రియాంక తెలిపారు. "గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన చట్టాన్ని బలహీనపరిచే కొత్త బిల్లును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం" అని ఆమె స్పష్టం చేశారు. కొత్త చట్టం ప్రకారం.. డిమాండ్ ఆధారిత నిధుల కేటాయింపు విధానాన్ని రద్దు చేసి, కేంద్రమే ముందుగా నిధులు నిర్ణయించేలా మార్పులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. దీనివల్ల గ్రామ సభల పాత్ర కూడా బలహీనపడుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

చాలా రాష్ట్రాలకు కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించడం వల్ల.. ఇప్పటికే జీఎస్టీ బకాయిల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ట్రెజరీ బెంచీల నుంచి 'కుటుంబం' గురించి ఒకరు వ్యాఖ్యానించగా.. "మహాత్మా గాంధీ నా కుటుంబ సభ్యుడు కాదు, కానీ నా కుటుంబ సభ్యుడి లాంటి వారు. దేశం మొత్తం అలాగే భావిస్తుంది" అని ఆమె గట్టిగా బదులిచ్చారు.

మరోవైపు, ఈ విమర్శలపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూ.. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగానే ఈ బిల్లును రూపొందించినట్లు తెలిపాయి. డిమాండ్ ఆధారిత కేటాయింపుల వల్ల బడ్జెట్‌లో అనిశ్చితి ఏర్పడుతోందని, కొత్త విధానంతో పక్కా ప్రణాళికతో నిధులు కేటాయించడం సాధ్యమవుతుందని వివరించాయి. కాగా, 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. కేంద్రం కొత్త బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో మహాత్మా గాంధీ ఫొటోలతో నిరసన తెలిపారు.

### పరకామణిలో యంత్రాలు, ఏఐ వాడండి..
## టీటీడీకి హైకోర్టు కీలక సూచన

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల శ్రీవారి హుండీ కానుకల లెక్కింపు కేంద్రమైన పరకామణిలో చోటుచేసుకునే దొంగతనాలను సాధారణమైనవిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఇది కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన సున్నితమైన విషయమని అభిప్రాయపడింది.

పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను వెంటనే ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. మానవ ప్రమేయాన్ని తగ్గించి, దాని స్థానంలో యంత్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతను వినియోగించాలని టీటీడీకి సూచించింది. చోరీలు జరుగుతున్నప్పటికీ ఇంకా పాత పద్ధతులనే అనుసరించడం సరికాదని వ్యాఖ్యానించింది.

అదే సమయంలో, కానుకల లెక్కింపులో సేవాభావంతో పాల్గొనే భక్తులను దొంగల్లా చూస్తూ, దుస్తులు లేకుండా తనిఖీలు చేయడం వంటివి సరికాదని హితవు పలికింది. వారిని అవమానించడం తగదని పేర్కొంది. ఈ పవిత్రమైన ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని కూడా స్పష్టం చేసింది. ఈ అంశంపై తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని ఇరుపక్షాల న్యాయవాదులను ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొత్త కానిస్టేబుళ్లకు అపాయింట్ మెంట్ లెటర్స్ అందజేసిన చంద్రబాబు, పవన్

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఎంపికైన 5,757 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలో మంగళవారం జరిగింది. మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. "కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఉన్న కేసులను అధిగమించి, నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నియామకాలు పూర్తి చేశాం. మా ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయి... వేరే వాళ్లు వస్తే పోతాయి" అని అన్నారు. తన హయాంలో గతంలో 23 వేలకు పైగా పోలీస్ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావించారు. "ఆనాడు వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని చెబితే నేను కూడా నమ్మాను. కానీ ఆయన్ను దారుణంగా హత్య చేశారు. అక్కడికి వెళ్లిన సీఐ ఉన్నతాధికారులకు వాస్తవాలు చెప్పలేదు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ నాపైనే ప్రచారం చేసి 2019లో గెలిచారు. ఆ రోజు పోలీసులు అప్రమత్తంగా ఉండి ఉంటే నేను ఓడిపోయేవాడిని కాదు" అని కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22వ తేదీ నుంచి 9 నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.

## ఆమె గట్టిగా స్పందించడంతో వెనక్కి తగ్గారు

- మొదటి పేజి తరువాయి

హాజరుకాకపోవ డమే దీనికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. మంగళవారం నాడు అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన చంద్రబాబు, పలు రాజకీయ, పార్టీ అంశాలపై స్పందించారు.తిరుమల పరకామణి చోరీ కేసును సాధారణ దొంగతనంగా చూడటాన్ని హైకోర్టు తప్పుపట్టిందని గుర్తుచేశారు. ఇది భక్తుల మనోభావాలతో ముడిపడిన తీవ్రమైన విషయమన్నారు. అలాగే, పీపీపీ విధానంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను వైసీపీ ఎంపీలు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని, అయితే ఆమె గట్టిగా స్పందించడంతో వారు వెనక్కి తగ్గారని తెలిపారు. పీపీపీ విధానం ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైందని, దీనివల్ల పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు.

ఇదే సమయంలో పార్టీ సంస్థాగత అంశాలపైనా చంద్రబాబు దృష్టి సారించారు. టీడీపీ జిల్లా కమిటీల అధ్యక్ష పదవుల నియామకంపై త్రిసభ్య కమిటీలతో చర్చలు జరిపినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే అవకాశం ఉన్నందున, పార్టీలో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రస్తుతమున్న 28.4 శాతం నుంచి 30 శాతానికి

పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.రెండు రోజుల్లో జిల్లా అధ్యక్షుల జాబితాను ప్రకటిస్తామని, నెలాఖరులోగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకోసారి కమిటీల పనితీరును సమీక్షిస్తానని, పనిచేయని వారిని నిర్మొహమాటంగా తొలగిస్తానని హెచ్చరించారు. జనవరి నుంచి నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పార్టీ క్యాలెండర్ ప్రకారం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఏపీ ఆల్ టైమ్ రికార్డు... ఇది చారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్‌లో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినట్టు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. డిసెంబర్ 16వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది రైతుల నుంచి ఏకంగా 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. దీని విలువ సుమారు రూ.5,938.20 కోట్లు ఉంటుందని, రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులకు మద్దతు ధర అందించడంలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో ఇప్పటికే అత్యధిక భాగం చెల్లింపులు పూర్తి చేశామన్నారు. ఇప్పటివరకు 3,79,538 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.5,682.77 కోట్లు జమ చేసినట్టు వివరించారు. మిగిలి ఉన్న రూ.255.43 కోట్ల బకాయిలను కూడా తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెసింగ్‌లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తోందని తెలిపారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని నాదెండ్ల మనోహర్ అన్నారు. సేకరణ కేంద్రాల్లో అవసరమైన గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లను సమృద్ధిగా అందుబాటులో ఉంచామన్నారు. రైతులు తమ ధాన్యం విక్రయించే క్రమంలో ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే తక్షణమే స్పందించేందుకు విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. 1967 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని, ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం ఉన్నట్లయితే, 24 గంటల్లోనే మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా రైతుల సౌకర్యార్థం 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను ఆశ్రయించి, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుని నష్టపోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారిక కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి, సరైన ప్రతిఫలం పొందాలని సూచించారు.

## మోదీకి ఆ రెండు అంశాలు అసలే గిట్టవు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) పేరు మార్పుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రెండు అంశాలు అసలే గిట్టవని ఆయన అన్నారు. ఒకటి రాహుల్ గాంధీ ఆలోచనలు, రెండోది పేదల హక్కులంటే ఆయనకు ఇష్టం ఉండదని విమర్శించారు. గాంధీజీ గ్రామ స్వరాజ్యం ఆలోచనలకు ప్రతిరూపమే గ్రామీణ ఉపాధి హామీ పథకమని, అలాంటి పేరు మార్పు సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఈ పథకం పేరు మార్పు బిల్లు మహాత్మా గాంధీ ఆలోచనలకు అవమానమని ఆయన అభివర్ణించారు. 2014 నుంచి ఈ పథకాన్ని బలహీనపరిచేందుకు కుట్రలు జరుగుతున్నాయని మోదీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు ఏకంగా ఆ పథకాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు.

## 600 బిలియన్ డాలర్ల సంపదతో ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర

టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం నాటికి ఆయన ఈ అరుదైన మైలురాయిని అధిగమించారు. ముఖ్యంగా ఆయనకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ 'స్పేస్‌ఎక్స్' త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి.

స్పేస్‌ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42 శాతం వాటా ఉంది. ఈ వాల్యుయేషన్ ప్రకారం ఒక్క స్పేస్‌ఎక్స్ నుంచే ఆయన సంపదకు 168 బిలియన్ డాలర్లు అదనంగా చేరతాయి. దీంతో సోమవారం నాటికి ఆయన మొత్తం సంపద 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత అక్టోబర్‌లోనే మస్క్ 500 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే.మస్క్ సంపద పెరగడానికి టెస్లా, ఎక్స్‌ఏఐ కంపెనీలు కూడా దోహదం చేస్తున్నాయి. టెస్లాలో ఆయనకు 12 శాతం వాటా ఉండగా, ఈ ఏడాది ఆ కంపెనీ షేర్లు 13 శాతం పెరిగాయి. డ్రైవర్ సీటులో సేఫ్టీ మానిటర్ లేకుండా రోబోట్యాక్సీలను పరీక్షిస్తున్నామని మస్క్ ప్రకటించడంతో సోమవారం టెస్లా స్టాక్ దాదాపు 4 శాతం లాభపడింది. మరోవైపు మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ 'ఎక్స్‌ఏఐ' కూడా 230 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో 15 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు చర్చలు జరుపుతోంది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఏఐ సంస్థలు వెంటనే స్పందించలేదని రాయిటర్స్ తెలిపింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ఉత్తరాంధ్రే రేపటి ఏవియేషన్ స్కిల్ హబ్

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :**భవిష్యత్తులో నైపుణ్యాల కోసం ప్రపంచం ఉత్త రాంధ్ర వైపు చూస్తుందని కేంద్ర పౌర విమానయా న శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఉత్తరాంధ్రలో ఏవియేషన్ ఎడ్యు సిటీ ఏర్పాటు కావడం దేశంలోనే చారిత్రాత్మక ఘట్టమని ఆయన పేర్కొన్నారు.విశాఖలో జీఎంఆర్ - మన్సాస్ సంస్థల మధ్య ఏవియేషన్ ఎడ్యుసిటీ నిర్మాణానికి సంబంధించి ఎంఓయూ మార్పిడి కార్యక్రమంలో గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. గడిచిన పద్దెనిమిది నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, మంత్రి లోకేష్‌లు ఉత్తరాంధ్రపై ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రశంసించారు.దేశ విమానయాన రంగం వేగంగా వృద్ధి చెందుతోందని, భవిష్యత్తులో లక్షలాది నైపుణ్య ఉద్యోగాల అవసరం ఉందని తెలిపారు. భోగాపురం విమా నాశ్రయం నిర్మాణం శరవేగంగా సాగుతోం దని, త్వరలో వ్యాలిడేషన్ ఫ్లైట్ ల్యాండ్ కానుందని చెప్పారు.ఏవియేషన్ యూనివర్సిటీని ఎడ్యు సిటీగా అభివృద్ధి చేయడం వల్ల దేశీయ, అంత ర్జాతీయ అవసరాలకు సరిపడే స్కిల్ వనరులు తయారవుతాయని పేర్కొన్నారు. ఈ ఎడ్యుసిటీ ఉత్తరాంధ్రను ప్రపంచ స్థాయి




ఏవియేషన్ హబ్ గా నిలబెడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నర్సీపట్నంలో శరవేగంగా నూకాంబికా ఆలయ నిర్మాణం



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిశెంబర్ 16) :**నర్సీపట్నం మున్సిపాలిటీ, అబిద్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది కొత్త అమావాస్య జాతర నూతన ఆలయంలో జరపాలన్న లక్ష్యంతో ఆలయకమిటీ మరియు అధికారులు పనిచేస్తున్నారు. దాదాపు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం బాగా శిథిలమైంది. ఆలయాన్ని పునర్నిర్మించాలని భావించిన అప్పటి ఆర్ అండ్ బి శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు 2018లో తమ కుటుంబం తరపున 10 లక్షలు జమ చేయగా, ప్రభుత్వం నుండి 40 లక్షలు మంజూరు చేయించారు. ఆ సమయంలోనే ఆలయానికి శంకుస్థాపన చేశారు. తర్వాత ప్రభుత్వం మారడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో కొంతమేర నిర్మాణం జరిగినప్పటికీ, పూర్తి చేయలేకపోయారు. మరళా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో నిర్మాణ పనులు జోరందుకున్నాయి. ఆలయ నిర్మాణం పూర్తవడానికి ఆ నిధులు సరిపోక పోవడంతో సభాపతి మరో 50 లక్షలు నిధులు తీసుకువచ్చారు. ఆలయం చుట్టూ ఉన్న నేల దుకాణాలు తొలగించాలని దేవాదాయ శాఖ అధికారులు ఇప్పటికే ఆదేశించారు. పాత ఆలయాన్ని పూర్తిగా తొలగించారు. అమ్మవారి మూలమూర్తిని ప్రస్తుతం ఉపాలయంలో భక్తుల దర్శనార్థం ఉంచారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

**రానున్న కొత్త అమావాస్య జాతర నూతన ఆలయంలోనే : ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు**

రానున్న కొత్త అమావాస్య జాతర నూతన ఆలయంలో జరిగే విధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం లోనే 50 లక్షల నిధులు విడుదల చేసి, అయ్యన్నపాత్రుడు దంపతులు శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు. మధ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మాణ పనులు నత్త నడకన సాగడమే కాకుండా, నిధులు దుర్వినియోగం అయ్యాయన్నారు. మరళా తమ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అయ్యన్నపాత్రుడు మరో 50 లక్షల నిధులు మంజూరు చేయించారన్నారు. దీంతో నిర్మాణ పనులు జోరందుకున్నాయన్నారు. వచ్చే ఏడాది జరగనున్న నూకాలమ్మ జాతర నూతన ఆలయంలోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్ నివారణపై యుద్ధం మొదలైంది.



**గాంజా నిర్మూల అవగాహన సైకిల్ ర్యాలీ**

**పాడేరు, పెన్ పవర్ డిసెంబర్:16:**జిల్లాలో గాంజాయ్ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం అవిశ్రాంతిగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటిడిఏ జంక్షన్ వరకు జరిగిన ఈ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి జిల్లా కలెక్టర్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్, డి.ఎస్.పి మహమ్మద్ షేక్ సహాభాజ్ సైకిల్ ర్యాలీలో పాల్గున్నారు. డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు మరియు స్కూల్ విద్యార్థులతో నో డ్రగ్స్ నో టెన్షన్, ఇదే మీ సక్సెస్ మంత్రం, గంజాయి నుండి భవిష్యత్తును రక్షించుకొండి, బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మనకొద్దు, అనే నినాదాలతో సైకిల్ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 900 ఎకరాలకు పైబడి గంజాయి సాగు చేసేవారిని గత రెండు సంవత్సరాల నుండి వాటిని ప్రజలు, రైతుల సహాయంతో పూర్తిగా నిర్మూలించగలుగుతున్నామన్నారు . యువత గంజాయి సాగు నిర్మూలనకు మండల స్థాయి కమిటీలు ఏర్పాటుచేసి, గ్రామస్థాయి నుండి కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వాటి నుండి కలిగే కష్టాలు, నష్టాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగం నుండి కాలేజ్, స్కూల్ విద్యార్థులకు, యువతి, యువకులు వాటి బారిన పడకుండా విద్య, పోలీస్,వైద్య, ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు, వెల్ఫేర్, లైన్ డిపార్ట్మెంట్స్ డ్రగ్స్ బారిన పడకుండా అనునిత్యం ఎవేర్నెస్ కల్పిస్తున్నామన్నారు.

సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ప్రజలకు, యువతి యువకులకు గంజాయి వినియోగం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్థాలు, నష్టాలు పై వివరించి వాటికీ దూరంగా ఉండాలని, అవగాహన కల్పిస్తున్నామన్నారు. మన బోర్డర్ దాటి వేరే ప్రాంతాల నుండి మన బోర్డర్ కు

చేరకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ర్యాలీ అనంతరం గోడ పోస్టర్లను రిలీజ్ చేశారు.

ఈ ర్యాలీ కార్యక్రమంలో పోలీస్, డిగ్రీ, జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చిన గంకల



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 16:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48 వ వార్డు కొండవాలు ప్రాంతంలో 48 వ వార్డు కార్పొరేటర్,గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు మంగళవారం నాడు ఉదయం నుంచి రాత్రి వరకు పై ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో రోడ్లు,కాలువలు,మెట్లు,అవసరం ఉన్న ప్రాంతాలను పరిశీలించి వాటికోసం కౌన్సిల్ లో చర్చిస్తామని,వీధి దీపాలు వెలగని ప్రాంతాలను గుర్తించి సంబంధిత అధికారితో మాట్లాడి పరిష్కారం చూపమని కోరారు. ఈ సందర్భంగా కొండ వాలు ప్రాంత ప్రజలు ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో 24ఐ7 కోసం తవ్విన గుంతలను పూడ్చాలని,రోడ్లు, కాలువలు మరమ్మత్తులకు గురి అయ్యాయని వాటి స్థానంలో నూతనంగా నిర్మించాలని ప్రజలు నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. త్వరలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని గంకల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48 వ వార్డులో సమస్యలపై పర్యటన చేయడం జరిగిందని వార్డులో ఉదయం నుంచి రాత్రి వరకు పర్యటన చేసి ప్రజలు సమస్యలు పై పిర్యాదు స్వీకరించడం జరిగిందని,అందులో కొన్ని తక్షణమే పరిష్కారం చూపడం జరిగిందని,మరి కొన్ని విషయాలు పై పరిష్కారం చూపమని అధికారులను కోరడమైనదని,కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని వచ్చిన పిర్యాదు పై రాత్రి వరకు గ్రామంలో పర్యటన చేసి పని చేయని వీధి దీపాలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపమని కోరడమైనదని అన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజలకు ఉన్న సమస్యలపై పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన అన్నారు. వార్డు ప్రజలకు ఏ సమస్య వచ్చిన అన్ని వేళలో అందుబాటులో ఉంటానని ఇటువంటి సమస్య వచ్చినా తక్షణమే తనను సంప్రదించాలని గంకల కవిత అప్పారావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డులో పర్యటన చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నటువంటి గంకల కవిత అప్పారావు యాదవ్ పని తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# మాలగుమ్మి గెడ్డలో రాళ్లతో తాత్కాలిక ఆనకట

- శ్రమదానంతో గ్రామస్తులు నిర్మాణం.
- వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మాలగుమ్మి గ్రామస్తులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 16.** మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ, మాలగుమ్మి గ్రామంలో గల పారే గెడ్డలో గ్రామస్తులు శ్రమదానంతో రాళ్లతో తాత్కాలిక ఆనకట్టను నిర్మించినట్లు గ్రామస్తులు కొర్ర సిద్దేశ్వర రావు, కొర్ర బాలన్న, కొర్ర సోమన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. మాలగుమ్మి, వడ్డే కోడపుట్టు గ్రామ మధ్యన ఉన్న పారే గెడ్డలో వేసవి దృష్ట్యా రాకపోకలకు అనుకూలంగా ఉండే విధంగా గ్రామస్తులు అందరూ కలిసి శ్రమదానంతో రాళ్లను సేకరించి మనుష్యులు నడవడానికి రాళ్లను ప్యాకింగ్ చేశామన్నారు. గెడ్డలో ఈ రాళ్ల గట్టు నిర్మాణం చేయడం వల్ల తమ పంట పొలాల్లో, సాగు భూముల్లో వెళ్ళుటకు మార్గం సుగమవుతుందని, సరిహద్దు గ్రామమైన వడ్డే కోడపుట్టు, వడ్డేపుట్టు, అల్లంపుట్టు, సిందిపుట్టు తదితర గ్రామాలకు వెళ్ళటం దూరభారం తగ్గుతుందన్నారు. ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణానికి రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు హామీలు గానే మిగిలిపోతున్నాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి గెడ్డలో వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, ఆయా ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వంతాల చందు, కొర్ర శ్రీనుబాబు, సోమన్న, సుమారు 90 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో రిపీలింగ్ అండ్ అమెండింగ్

**బిల్-2025కు విశాఖ**
**ఎం.పీ.భరత్ మద్దతు**

**పాత చట్టాల రద్దుతోనే పారదర్శక పాలన**
**గరిష్ఠ పాలన, కనిష్ఠ ప్రభుత్వం లక్ష్యం"**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :**రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్-2025కు విశా ఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్ లోక్‌సభలో మద్దతు తెలుపుతూ శక్తివంతమైన ప్రసంగం చేశారు. మన రాజ్యాంగం ఒక జీవంతమైన పత్ర మని పేర్కొన్న ఆయన, కొత్త చట్టాల ప్రవేశంపై మాత్రమే దృష్టి పెట్టి పాత, అనవసరమైన చట్టా లను సమయానికి రద్దు చేయకపోవడం వల్ల పాలనలో గందరగోళం ఏర్పడిందని అన్నారు.

గత ఒక దశాబ్దంలో ఎన్డీఏ ప్రభుత్వం ఈ అసమ తుల్యతను సరిదిద్దుతూ 40,000కు పైగా అన వసర కాంప్లయన్స్‌లను తొలగించడంతో పాటు, 1,500కు పైగా పాత చట్టాలను రద్దు చేసిందని శ్రీభరత్ గుర్తుచేశారు. దీని వల్ల పాలన సులభ తరమై, ప్రజలు వ్యవసాయులు వ్యాపార వర్గా ల్లో నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదే శ్ సందర్భాన్ని ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్-2022, త్రీ క్యాపిటల్స్ యాక్ట్-2020 వంటి వెనుకబడిన చట్టాలు ప్రజల్లో అయోమయాన్ని సృష్టించి, ప్రభుత్వంపై విశ్వాసాన్ని దెబ్బతీశాయని అన్నా రు. అయితే, కొత్త ప్రభుత్వం ఈ చట్టాలను రద్దు చేసి, ప్రగతిశీల సంస్కరణలను అమలు చేయ డంతో ప్రజల్లో నమ్మకం తిరిగి నెలకొనిందని చెప్పారు.ఇటీవల జరిగిన సీఐఐ సమిట్‌లో రాష్ట్రానికి రూ 13 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ఇందుకు నిదర్శనమని భరత్ పేర్కొ న్నారు. రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్-2025 కేవలం పాత చట్టాల రద్దుకే పరిమితం కాదని, పారదర్శకత, నమ్మకం, అలాగే గరిష్ఠ పాలన కనిష్ఠ ప్రభుత్వం అనే సూత్రాలతో భవిష్యత్తుకు సిద్ధమైన భారతదేశాన్ని నిర్మించడమే దీని అసలు లక్ష్యమని లోక్‌సభ వేదికగా ఆయన స్పష్టం చేశారు.



# మంచినీటి బోరుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 16**

అల్లూరి సీతారామరాజు జిల్లా. హుకుంపేట మండలం గోచ్చేరి గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకంలో దాదాపు నాలుగు లక్షల 50 వేల రూపాయలతో ఇంటింటికి మంచినీరు అందించాలని ఈ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలు నిర్మిస్తున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబిడి సరోజ కుమారి అరుకు మార్కెట్ యాడ్ వైస్ చైర్పర్సన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ వార్డ్ నెంబర్ లవ రాజు గ్రామ ఐక్య సభ్యుడు వంతల రవీంద్ర టిడిపి సీనియర్ నేత పాంగి నల్ల బాబు పాడి శేషగిరి సిరగం పంతులు సురకతి మత్యలింగం . మరియు గ్రామ మహిళలు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మంగళపాలెంలో వన్ ధన్ వికాస్ కేంద్రం ప్రారంభం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మంగళపాలెం గ్రామంలో వన్ ధన్ వికాస్ కేంద్రం చింతపండు హబ్ ను గ్రామ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా గ్రూపు మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వన్ ధన్ వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతులు పండించే సిరిధాన్యాలు, చింతపండు, ఇతర అటవీ ఉత్పత్తులను వన్ ధన్ వికాస్ కేంద్రం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, వాటి ద్వారా వచ్చే లాభాలను డ్వాక్రా గ్రూపు సభ్యులు సక్రమంగా వినియోగించుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రామరాజు, పిసా ఉపాధ్యక్షుడు బాబురావు, సత్యనారాయణ,వెలుగు సీసీ రాజబాబు, శోభన్ బాబు, రామకుమారితో పాటు డ్వాక్రా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




## వైసీపీ నాయకులు తల్లకిందులుగా తపస్సు చేసిన పార్టీని రాష్ట్ర ప్రజలు నమ్మరు - ప్రసాదుల శ్రీనివాసరావు




**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 16:**కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని కానీ వైసిపి నాయకులు కోటి సంతకాల పేరుతో ప్రజలను తప్పు దారి పట్టించాలని చూస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాలని గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు.
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ పేరుతో చేస్తున్న డ్రామాలు నాటకాలను
పాత్రకేయులు సమావేశంలో తిప్పికొట్టారు, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో ప్రజలెవరు స్వచ్ఛందంగా సంతకాలు పెట్టలేదని, కోటి సంతకాల సేకరణ అదంతా ఓ బోగస్ అని, ఆఫ్టర్ ఫ్లాప్ సినిమా అని విమర్శించారు, మెడికల్ కాలేజీల పి పి పి విధానం మేలని భారత్ పార్లమెంటరీ స్థాయి సంఘం కూడా సానుకూల ప్రకటన చేసిందని దాన్ని పరిశీలించాలని కోరారు. అవగాహన లేకుండా వైసిపి నాయకులు నానా యాగి చేస్తున్నారని, వీటన్నిటికీ త్వరలో గాజువాక షీలా నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద మెడికల్ కాలేజీ నిర్మించి వైసిపికి బుద్ధి చెబుతామన్నారు, ఈ కార్యక్రమంలో 73వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సింగూరి అనంత్. గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్. టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు అంజిబాబు. మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు రహిమాన్. బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్య రావు . నియోజవర్గ బీసీ సెల్ కార్యదర్శి భాస్కరరావు 65, 66 వార్డుల క్లస్టర్ ఇన్చార్జులు కే శ్రీనివాసరాజు. సత్యనారాయణ.. శ్రావణ. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి హెూమం ధనుర్మాసు సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనలకు ఏర్పాట్లు



**గాజువాక: పెన్ పవర్ , డిసెంబర్ 16:**గరుడాద్రి కొండపై వెలసిన శ్రీ భూ సమేత వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హెూమము భక్తులతో కలిసి ఆలయ కమిటీ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు ఎం భాస్కర ఆచార్యులు నిర్వహణలో అత్యంత వైభవంగా హెూమము నిర్వహించారు . అర్చకులు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన కార్యక్రమాన్ని తెల్లవారుజామున నుండి సుప్రభాత సేవ ప్రారంభమవుతాయని ఉత్తర ద్వార దర్శనాలు ఉదయం 5:30 నుండి 11 గంటల వరకు మాత్రమే భక్తులకు ఉత్తర ద్వారా రాజగోపురం ద్వారా దర్శనం కోసం సుమారు పదివేల మంది భక్తులు విచ్చేస్తారని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు రామలక్ష్మి దంపతులు, పెంటకోట రాజు,గౌరుసు రామలక్ష్మి,శరగడం సావిత్రమ్మ, కాంతమ్మ, చిన్నమ్మలు, నాగమణి, పద్మ, చిట్టమ్మ, మంగమ్మ, ఉషారాణి, లక్ష్మమ్మ, స్వాతి, రాజులమ్మ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అఖిల భారత మహాసభ జెండా ఆవిష్కరణ.

సీఐటీయు అఖిలభారత మహాసభ సందర్భంగా జెండవిస్కరణ.



**హుకుంపేట పెన్ పవర్ 16** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం డిసెంబర్ 31 నుండి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నం లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చెయ్యాలని హుకుంపేట మండల కేంద్రంలో సీఐటీయూ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరూ.
ఈ కార్యక్రమనికి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొనీ
మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వాలు 27 కార్మిక చట్టలను రద్దుచేసి, నాల్గు లేబర్ కోడ్స్ గా వాటిని మార్చి కార్మిక హక్కులను కాళరస్తుందన్నారు.
8 గంటల పనిధినన్ని 12 గంటలకు పెంచి కార్మికులను ఉల్లంఘించి వారిని బానిసలుగా మారుస్తుందన్నారు.
సంఘం పెట్టుకునే హక్కు లేకుండా యజమానులకు అనుకూలంగా చట్టాలు మార్చేశారన్నారు.
కార్మిక హక్కులు కాపాడాలని
సమాన పనికి సమాన వేతనం ఇవ్వలని వారు డిమాండ్ చేశారు
కార్మిక హక్కులు సాధనకై, మరియు
బీజేపీ రాష్ట్ర టిడిపి కూటమి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జనవరి 4వ తేదీన విశాఖలో జరిగే బహిరంగ సభలో అత్యధిక మంది కార్మికులు , కర్షకులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలని వారు పిలిపిస్తుంది
ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణారావు ఆశ యూనియన్ నాయకులు, అసంఘటిత కార్మిక నాయకులు జి ఆనంద్ కె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ర్యాలీ కాదు.. 'రప్పా రప్పా' నినాదాల ప్రదర్శనే..!

- పీపీపీ పేరుతో ప్రజల్లో గందరగోళం
- బీజేపీ కూటమి నేత బొండ్ల చిరంజీవి




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 16:** పీపీపీ విధానంపై వైసీపీ నిర్వహించిన ర్యాలీకి ఎలాంటి సారాంశం లేదని, అది ర్యాలీలా కాకుండా కేవలం 'రప్పా రప్పా' నినాదాలతో జరిగిన హడావుడిలా మాత్రమే కనిపించిందని బీజేపీ కూటమి నాయకుడు బొండ్ల చిరంజీవి విమర్శించారు.పీపీపీ విధానంలో ప్రైవేటీకరణకు సంబంధించి ఎక్కడా ప్రస్తావన లేదని, దీనిపై ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు (జీఓలు) కూడా విడుదల కాలేదని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ వైసీపీ కావాలనే ప్రజల్లో అపోహలు సృష్టిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ర్యాలీలు నిర్వహిస్తోందని ఆరోపించారు.వైసీపీ ఎంపీలంతా కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి పీపీపీ అంటే ప్రైవేటీకరణ అంటూ ఆరోపించేందుకు ప్రయత్నించారని, అయితే ఆమె వాస్తవాలను స్పష్టంగా తెలియజేసి పంపించారని తెలిపారు. అయినా అదే అంశాన్ని వక్రీకరిస్తూ రాజకీయ లబ్ధికి వాడుకోవడం సరికాదన్నారు.అధికారమే లక్ష్యంగా ప్రజలను, రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టించే రాజకీయాలు ఇక సాగవని చిరంజీవి అన్నారు. ప్రజలు ఇప్పుడు అవగాహన కలిగిన వారని, వేగంగా మారుతున్న సాంకేతికతతో మంచి-చెడులను తక్షణమే గుర్తించే స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ వైసీపీ ఇంకా పాత పద్ధతుల్లో, ముందే సిద్ధం చేసిన స్క్రిప్టులతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, నిజాయితీ ఎంతో ముఖ్యమని, అవి కోల్పోయిన రోజే ఇలాంటి పరిస్థితులు ఏర్పడతాయని వ్యాఖ్యానించారు. అర్థం లేని ర్యాలీలు, నినాదాలతో ప్రజలను మభ్యపెట్టడం ఇక సాధ్యం కాదన్నారు.

## సిగనాపల్లి రంగురాళ్ల క్వారీలో విచారణ- అక్రమ తవ్వకాలపై కేసు నమోదు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 16:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ పరిధిలోని సిగనాపల్లి రంగురాళ్ల క్వారీలో అక్రమంగా రంగురాళ్ల తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.గూడెం కొత్తవీధి సీఐ సుధాకర్, ఎస్సై సురేష్‌తో కలిసి క్వారీని పరిశీలించారు. గుట్టుచప్పుడు కాకుండా రంగురాళ్ల తవ్వకాలు చేపట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు.ఇకపై అక్రమంగా రంగురాళ్ల తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్, ఎస్సై సురేష్, దామనపల్లి విఆర్‌ఓ తగ్గి రామారావు, సంకాడ విఆర్‌ఓ కె. వరప్రసాద్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షురాలు సంధ్య

- కుంభీరిపడలో పోతురాజు పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ.
- టిడిపి నాయకులు చెండా బాపూజి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 16.** మండలంలో గల మాకవరం పంచాయతీ కుంభీరిపడ గ్రామంలో శ్రీ శ్రీ పోతురాజు పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ ( సంధ్య) చేతుల మీదుగా ప్రారంభించినట్లు టిడిపి నాయకుడు చెండా బాపూజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ.. గ్రామస్తులు శ్రీశ్రీ పోతురాజు పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారని, ఈ నేపథ్యంలోనే మండల టిడిపి అధ్యక్షురాలు ద్వారా టోర్నమెంట్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషాదాయకమని, పోతురాజు పండుగ శుభాకాంక్షలు సన్యాసమ్మ తెలిపినట్లు బాపూజీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రఘుపతి పడాల్, జోహార్, పరశురాం, గ్రామ పెద్దలు జయరాం, రామచందర్, రామదాస్, మధు, గోపాల్, గోపి సింహాద్రి, భాస్కర్, లైకొన్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాచలంలో వైభవంగా ధనుర్మాస మహెూత్సవాల ప్రారంభం

- స్వామివారి సన్నిధిలో మ్రోగిన 'నెలగంట'



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 16 :**పురాణ ప్రసిద్ధమైన సింహాచల పుణ్యక్షేత్రం భక్తి శ్రద్ధలతో పరవశించింది. శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో మంగళవారం ధనుర్మాస మహెూత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సింహగిరి అంతటా భక్తి వాతావరణం వెల్లివిరియగా, ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చారణలతో మార్మోగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు, సహాయక కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు, అర్చక స్వాములు, వేద పండితుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం గం.1:01 నిమిషాలకు శాస్త్రోక్తంగా 'నెలగంట' ఉత్సవం నిర్వహించారు.
స్వామివారి సన్నిధిలో మ్రోగిన నెలగంట ధనుర్మాస ఆగమనానికి ప్రతీకగా నిలిచి భక్తుల హృదయాల్లో పరమానందాన్ని నింపింది. వేదమంత్రాల ఘోష మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ధనుర్మాసం అంతటా స్వామివారికి నిర్వహించనున్న ప్రత్యేక సేవలు, నిత్య పూజలు, ఉత్సవాలకు ఇది శుభారంభంగా భావిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఆలయ పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, పీఆర్‌ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ధనుర్మాస శుభారంభాన్ని దర్శించుకుని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు.

## సింహగిరిపై అంగరంగ వైభవంగా స్వాతి హెూమం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** సింహగిరిపై వెలసిన శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి పురస్కరించుకుని మంగళవారం స్వాతి హెూమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ప్రభాత ఆరాధనలు అనంతరం ఉత్తర రాజగోపురం సమీపంలోని కళ్యాణ మండపంలో హెూమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్, గోవిందరాజ స్వామిని శాస్త్రోక్తంగా ఆసీనులను చేసి హెూమాన్ని నిర్వహించారు.
ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో పంచ శుక్తాలు, నృసింహ, సుదర్శన మూలమంత్రాలతో హెూమం నిర్వహించగా, భక్తులు అష్టోత్తర శతనామ పూజలో పాల్గొన్నారు. మహా పూర్ణాహుతితో హెూమం ముగిసింది. ఈ హెూమ మహెూత్సవంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 జంటలు పాల్గొని స్వామివారి దివ్యానుగ్రహాన్ని పొందారు. అనంతరం యజ్ఞ ప్రసాదం, వేద పండితుల ఆశీర్వాదం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు దేవస్థానం అధికారులు, సిబ్బంది సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సజావుగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఐటిఐ నూతన ప్రిన్సిపాల్ గా శ్రీ వై రామ్మోహన్ రావు పదవి బాధ్యతలు




**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16:**-చింతపల్లి ప్రభుత్వ ఐటిఐ నూతన ప్రిన్సిపాల్ గా శ్రీ వై రామ్మోహన్ రావు మంగళవారం పదవి బాధ్యతలుస్వీకరించారు,ఆయన గతంలో డిఎల్టిసి శ్రీకాకుళం నందు అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్నా సమయంలో చింతపల్లి ఐటిఐ కి ప్రిన్సిపాల్ గా పదోన్నతి పై ఇక్కడకు రావడం జరిగింది.ఈ సందర్భంగా
ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతానికి ఇలా పదోన్నతి పై రావడం చాలా ఆనందంగా ఉందని ఇక్కడ వాతావరణానికి చాలా త్వరగా అలవాటు చేసుకుని సంస్థని అభివృద్ధి చెయ్యడం తో ముందుకు తీసుకెళ్లడానికి అలాగే పిల్లల యొక్క భవిష్యత్తుని చాలా చక్కగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి, అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపడం జరిగింది,
ఈ కార్యక్రమంలో ఐటిఐ సిబ్బంది అందరూ కూడా ఆయనకు స్వాగతించి పదోన్నతి పొందిన సందర్భంగ పుష్పగుచ్చం ఇచ్చి చింతపల్లి ఐటిఐ కు స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐటిఐ శిక్షణ అధికారి రమణ, సూపర్డెంట్ నానీబాబు, సిబ్బంది రాంప్రసాద్, విద్యాసాగర్, ఆనంద్, దొర, ఎం లక్ష్మి, సతీష్, సుజాత మొదలగువారు పాల్గొన్నారు.

# నేవీ, కేంద్ర ప్రభుత్వ సంస్థలతో బెహరా ఆసుపత్రి ఒప్పందం

**ఈస్టర్న్ నావెల్ కమాండ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు**




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 16 :** గోపాలపట్నంలో ఉన్న ప్రముఖ బెహరా ఆసుపత్రి నేవీకి చెందిన కేంద్ర ప్రభుత్వ సంస్థలతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఈస్టర్న్ నావెల్ కమాండ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు నేటి నుంచి బెహరా ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలను పొందవచ్చని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అవుట్ పేషెంట్ (ఓపి) సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నేవీకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.

బెహరా ఆసుపత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, నెఫ్రాలజీ (డయాలసిస్), పీడియాట్రిక్, గైనకాలజీతో పాటు క్రిటికల్ కేర్ విభాగాల్లో నిపుణులైన వైద్యుల ద్వారా నిత్యం వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన డాక్టర్లు, సిబ్బంది సేవలు రోగులకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ ఒప్పందం వల్ల నేవీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు సులభంగా, ఖర్చు లేకుండా అందే అవకాశం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఇది సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన ముందడుగని, భవిష్యత్తులో మరిన్ని విభాగాల్లో సేవలను విస్తరించనున్నట్లు డా.రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమం నేవీ ఉద్యోగుల్లో హర్షాతిరేకాలను వ్యక్తం చేయిస్తూ, ప్రాంత ప్రజలకు కూడా బెహరా ఆసుపత్రి సేవలపై విశ్వాసాన్ని మరింత పెంచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## వన్ ధన్ వికాస్ కేంద్రం (హబ్ భవనం) ప్రారంభోత్సవం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,డిసెంబర్ 16:** గూడెం కొత్తవీధి మండలంలోని సంకాడ పంచాయతీ పరిధిలో ఉన్న నిమ్మలపాలెం గ్రామంలో వన్ ధన్ వికాస్ కేంద్రం (హబ్ భవనం) ప్రారంభోత్సవ కార్యక్రమం సర్పంచ్ నాగులమ్మ,వెలుగు సీసీ సన్యాసమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.కె.వీధి మండల టీడీపీ మాజీ జనరల్ కార్యదర్శి మామిడి నాగేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వన్ ధన్ వికాస్ హబ్ ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమని, దీని ద్వారా గ్రామీణ గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు చేతివృత్తి పనులు నేర్చుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. కుట్టుమిషన్లు, ఇస్తరాకుల తయారీ వంటి పనుల్లో శిక్షణ పొందడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ హబ్ భవనం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, అవసరమైన మిషనరీ కొనుగోలుకు పదిహేను లక్షల రూపాయలను ఐటీడీఏ ద్వారా ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సభ్యులు, గ్రామ పెద్దలు, వెలుగు గ్రామ సభ్యులు, పీఓ ఆనంద్, సీసీ మోహన్, వివోలు, పెసా ప్రతినిధులు, కూటమి సభ్యులు మామిడి సుభద్ర, మామిడి మురళీకృష్ణ, మామిడి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రింతాడలో గ్రామ పంచాయతీల పునర్విభజనకై గ్రామసభ

**గ్రామస్తులు కొత్త పంచాయతీల ఏర్పాటు ఆమోదం**



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, డిసెంబర్ 16:** గ్రామ పంచాయతీల పునర్విభజనలో భాగంగా రింతాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సభకు సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షత వహించారు. సభలో గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల పునర్విభజన చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. పునర్విభజన ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సౌలభ్యం, సేవల సమీపత, ఆర్థిక మరియు సామాజిక లబ్ధాలు లభిస్తాయని గుర్తించారు. సభలో వెల్లడించిన వివరాల ప్రకారం, రింతాడ గ్రామ పంచాయతీలో రెండు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి:రింతాడ రెవెన్యూలో రింతాడ, తీములబంద, ముల్లమెట్ట వున్నాయి. ఫారెస్ట్ గ్రామాలు: గుర్రాలగొంది, ఇందిరగర్ కొత్తూరు, ఉబపాలం, ఈదులబంద, బొడ్డమానుబంధ, కడుగుల ఉన్నాయి. ఆసరాడ రెవెన్యూలో ఆసరాడ, గోమవీధి, చేలకవీధి, ఉయ్యాలమామిడి వీధి వున్నాయి. గ్రామస్తులు ఈ ప్రాంతాలను కలిపి రింతాడ గ్రామ పంచాయతీగా కొనసాగించడానికి ఆమోదం తెలిపారు. తద్వారా, ఏబులం కేంద్రంగా కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటులో ఏబులం రెవెన్యూలో ఏబులం కట్టువీధి, కుమ్మర వీధి, ఫారెస్ట్ గ్రామాలు కుమ్మర వీధి, కొత్త బంద, నేలపాడు, పారికాలు, రవీమానుపాకలు, పెద్దపాడు, జగ్గంపాడు, దుచ్చరిపాలెం రెవెన్యూలో: గరువు వీధి,వంచుల పంచాయతీలో: ఈ.కోడిసింగి, కొండవాడ గ్రామాలు వున్నాయి. గ్రామస్తులు నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడాన్ని రెండో అంశంగా ఆమోదించారు. ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ రింతాడ, ఏబులం పంచాయతీ కార్యాలయాలు ప్రజలకు దూరంగా ఉన్నందున కొత్త పంచాయతీల ఏర్పాటుతో సేవలకు సులభత, పరిపాలన సమర్థత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, సిబ్బంది, వార్డు సభ్యులు లక్ష్మణ్, సిద్దేశ్వర రావు, పీసా సభ్యులు భీమేశ్వర పడాల్, ఇమ్మానుయేల్ (సిద్దు), రమేష్, సోమరాజు, కృష్ణ, కూటమి నాయకులు శరభన్న దొర, రంగారావు, సంజీవ్ రావు, బాలరాజు, బ్రహ్మజీ, కోటి, శోభారాణి, రామారావు, సత్యనారాయణ, వైసీపీ నాయకులు లక్ష్మణ్, వెంకటరావు, రామమూర్తి, చందు, రాంబాబు, సిపిఐ నాయకులు సత్తిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి తదితరులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఉద్యమం విజయం

**ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది చిన్న శ్రీను**



**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** విజయనగరం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, జడ్పీ చైర్మన్, భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను విజయనగ రం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్సిపి పత్రిక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెడిక ల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిన్న నిర్వహించిన ప్రజా ఉద్యమం ప్రజల సాక్షిగా విజయవంతమైందని తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం పొందే హక్కు ప్రజలకు ఉందని, అలాంటి కీలక రంగాలను కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుంటే ప్రతి పక్షంగా వైసీపీ మౌనంగా ఉండబోదని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు రాజకీయాలకు అతీతంగా మద్దతు పలికారని, పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి సంతకాలు చేసి తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారని తెలిపారు. ప్రజల నిర్ణ యాన్ని గౌరవించకుండా జిల్లా మంత్రి చేసిన అవగాహన రాహిత్యపు వ్యాఖ్యలు బాధాక రమని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే వైద్య విద్యను శంషాబాద్ ఎయిర్‌పోర్టుతో పోల్చడం శోచనీయమని విమర్శించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తిగా ఉండి కూడా ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం సరికా దని అన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామ న్న మంత్రి వ్యాఖ్యలు అసత్యమని తేల్చిచెప్పా రు. ఏ అంశంపై అయినా మాట్లాడేముందు పూర్తి అవగాహన పెంచుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని చిన్న శ్రీను కోరారు. ఈ పత్రిక సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు కె.వి. సూర్యనారాయణ రాజు, నెక్కల నాయుడు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి, జిల్లా ప్రచార కమిటీ విభాగ అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీను, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మొదలైతే విమర్శలు

**అమర్నాథ్ వ్యాఖ్యలపై వీఎంఆర్డీఏ చైర్మన్ మండిపాటు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దుష్ప్రచారంతో పాటు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని వీఎంఆర్ డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ తీవ్రంగా విమ ర్శించారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ఎలాంటి అవ గాహన లేకుండా ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఐటీ పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి ఉద్యో గాలు, ఆదాయం వస్తాయన్న మౌలిక సత్యాన్ని అమర్నాథ్ కావాలనే విస్మరిస్తున్నారని తెలిపా రు. సత్వ సంస్థకు భూమి కేటాయింపు పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరిగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని స్పష్టం చేశారు. అయినప్పటికీ 'రియల్ ఎస్టేట్' అంటూ ముద్ర వేసి పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం రూ.2.66 లక్షల కోట్ల అప్పులు చేసి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని, ఇప్పు డు కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడు గులు వేస్తుంటే విమర్శలకు దిగుతున్నారని అన్నారు. జగన్ పాలనలో ప్రజా ఆస్తులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో రాష్ట్ర ప్రజలకు బాగా తెలు సని, వైసీపీ పాలనలో అవినీతి, అప్పులు, విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని విమర్శించా రు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే కూట మి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారని ప్రణవ్ గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. మెరుగైన విద్యకు పీపీపీ విధానమే ఉత్తమమని పార్లమెంటరీ స్థాయి సంఘం ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తు చేశారు.

జగన్‌మోహన్ రెడ్డి భారీ ప్యాలెస్ నిర్మించారని, కానీ ఒక్క మెడికల్ కాలేజ్ కూడా నిర్మించలేకపో యారని ఎద్దేవా చేశారు. అభివృద్ధి

## డిసెంబర్ 23న జీవీఎంసీ 3వ జోన్‌లో

**షాపులు, కమ్యూనిటీ హాల్‌కు బహిరంగ వేలం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న షాప్ రూములు, కమ్యూనిటీ హాల్‌ను గుత్తకు ఇచ్చేందుకు డిసెంబర్ 23న బహిరంగ వేలం నిర్వహించను న్నట్లు 3వ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ తెలిపారు. ఈ వేలం డిసెంబర్ 23న ఉదయం 11 గంటలకు జీవీఎంసీ 3వ జోన్ ఆశీలు మెట్ట కార్యాలయంలో జరుగుతుందని ఆయన వెల్ల డించారు. మూడు సంవత్సరాల కాలపరిమితి తో గుత్తలకు ఇవ్వనున్న ఈ ఆస్తులపై ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చున్నారు. 3వ జోన్ పరిధిలోని యం.వి.పి కాలనీ వాణిజ్య సము దాయంలో షాప్ రూమ్ నెంబర్లు 10, 11, 12, 13, 14, 15, 16లు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయంలో షాప్ రూమ్ నెం. 09, జగ్గా రావు బ్రిడ్జి వాణిజ్య సముదాయంలో షాప్ రూ మ్ నెం. 06, అలాగే బి.టి.ఆర్ కాలనీ రెల్లివీధిలో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు ఈ బహిరంగ వేలం నిర్వహించనున్నారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆసక్తి గల పాటదారులు పని వేళల్లో జీవీఎంసీ 3వ జోనల్ కమిషనర్ కార్యాలయంలోని పర్యవేక్షకులను సంప్రదిం చాలని ఆయన సూచించారు.

# డెఫ్ & డంబ్ స్కూల్‌లో సేవా దృక్పథంతో



**కురసాల కన్నబాబు జన్మదిన వేడుకలు**

**బిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 16 :** ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ కురసా ల కన్నబాబు జన్మదిన వేడుకలను విజయన గరం నగరపాలక సంస్థ పరిధిలోని వైష్ణవ వీధిలో ఉన్న డెఫ్ ద డంబ్ స్కూల్‌లో మంగళవారం సేవాభావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్స న్, వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సిరమ్మ స్కూల్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, పిల్లలకు స్వయం గా కేక్ తినిపించారు. అనంతరం చాక్లెట్లు, బిస్కె ట్లు, స్వీట్లు పంపిణీ చేసి కొంతసేపు వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పిల్లల ముఖాల్లో చిరునవ్వులు పూయగా, కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

ఈ వేడుకల్లో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, సోల్జర్స్ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలవడమే లక్ష్యం గా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వారు తెలిపారు.

# సాడిపేటవీధి లో సిసి రోడ్డు సిసి డ్రైన్ శంకుస్థాపన

**జెడ్పీటీసీ, ఎంపిపి నిధులతో నిర్మాణం**



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16 :-** చింతపల్లి పంచాయతీ సాడిపేట వీధి లో మంగళవారం జెడ్పీటీసీ, ఎంపిపి నిధులతో సిసి రోడ్డు సిసి డ్రైన్ ఎంపిపి కుమారి కోరాబు అనూషదేవి జడ్పిటిసి పోతురాజు కలిసి శంకుస్థాపన చేసినారు జడ్పిటిసి పోతురాజు బాలయ్య మాట్లాడుతూ సిసి డ్రైన్ కోసం జెడ్పీటీసీ నిధుల నుండి మూడు లక్షల మంజూరు చేయడం జరిగిందని అదే క్రమంలో ఎంపిపి నిధుల నుండి సిసి రోడ్డు నిర్మాణం కొరకు నాలుగు లక్షలు మంజూరి చేయడం జరిగిందని అన్నారు. మా హాయాంలో చింతపల్లి పంచాయతీ లో త్రాగు నీరు,సిసి రోడ్లు,సిసి డ్రైన్సు కోసం లక్షలాది రూపాయలు వ్యయం చేయడం జరిగిందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా ఎంపి గారు నిధులు 40 లక్ష రూపాయలతో చింతపల్లి లో కళ్యాణ మంటపం నిర్మాణం జరుగుతుదనీ అది త్వరలో పూర్తి అ వుతుందనీ అన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందనీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లీ గుత్తేదారు లు పవన్ సాయి గ్రామస్తులు పాల్గొన్నారు.?

# అక్రమదారులకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

**భారత్‌ఆదివాసీపార్టీ అధ్యక్షులు మొట్టడంరాజబాబు**



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16 :-** మాది పోరాటం మీది రాజకీయ ఆరాటమని పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మని ఉద్దేశించి భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమదారులకు అండగా నిలబడిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వమ్మని ఉద్దేశించి రాజబాబు మాట్లాడుతూ జికె వీధి మండలం జికెవీధి పంచాయతీ, జికె వీధి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 87 లో 8ఎకరాల 40 సెంట్ల భూమిని ప్రభుత్వ అవసరాల కోసం ఒక గిరిజనుడు వద్ద గతంలో ప్రభుత్వం కొనుగోలు చేయగా, అందులో సగం భూమిలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించారని, సగం భూమిని కొంతమంది గిరిజనులు, గిరిజనేతరులు ఆక్రమించుకొనగా, దానిలో సగానికి పైగా భూమిని ప్రభుత్వ ఉద్యోగి అయినా పసుపులేటి రామకృష్ణ భార్య పసుపులేటి దుర్గారాణి పేరు మీద ఆర్వోఎఫ్ఆర్ పట్టా వచ్చిందని, ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఇచ్చింది భూమినిసాగు చేసుకోవడానికి కానీ ప్లాట్స్ వేచి అమ్మడానికి కాదని, నిజనికి ప్రభుత్వ భూమిని ఆనుకొని ఉన్న ఫారెస్ట్ భూమిని సాగు చేసుకొనేది కొత్తపాకలకు చెందిన ఆదివాసీలని, వాళ్ళని మోసగించి పసుపులేటి రామక్రిష్ణ తన పరపతిని ఉపయోగించి తన భార్య పేరు మీద, అటవీ భూమిని,ప్రభుత్వ భూమిని కలిపి ఆర్వోఎఫ్ఆర్ పట్టా పొందాడు. 4 ఎకరాల పై చిలుకు ప్రభుత్వ భూమి ఉండగా ప్రభుత్వం నుండి వచ్చిన సులభకాంప్లెక్స్ కానీ ఇతర కార్యాలయాలకు స్థలం లేదని చెప్పడంతో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి విచారణ మొదలు పెట్టడంతో ఇన్ని విషయాలు బయటక వచ్చాయని, దాంతో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించి, తహశీల్దార్ కు పిర్యాదు చేయడంతో అక్రమార్కులందరికీ నోటీసులు జారీ చేయడంతో,ఈ స్థలమంతా నాదేనని, ఎవరు భయపడవలసి అవసరంలేదని అక్రమార్కులందరికి అభయమిచ్చి,నేను మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు సోదరుడనని రెవెన్యూ అధికారులకు భయపెట్టడం జరిగిందని,ఆ స్థలంలో నిర్మాణం మొదలు పెట్టగానే రెవిన్యూ అధికారులు అడ్డుకోగా,ఈ విషయాన్ని మాజీమంత్రి పసుపులేటి బాలరాజు దృష్టికి తీసుకెల్లినట్లు తెలిసింది,ఆయన పట్టించుకోకపోవడంతో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మ దగ్గరకు వెల్లి మొర పెట్టుకోవడంతో చిగురు, మొదలు తెలియని గిడ్డి ఈశ్వరమ్మ గుడ్డిగా పసుపులేటి రామకృష్ణ ను నమ్మి కల్లు తాగిన కోతిలా రెవెన్యూ అధికారులపై చిందులు వేయడం సిగ్గు చేటని,ఆ భూమి ప్రభుత్వానిది కాకపోతే గిడ్డి ఈశ్వరమ్మలాగా గుడ్డిగా అధికారులు వెళ్ళరు కదా,ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న వరకు పోరాడుతామని, అలాగే పసుపులేటి రామకృష్ణ భార్య పసుపులేట దుర్గారాణి ప్రభుత్వ ఉద్యోగి కనుక ఆర్వోఎఫ్ఆర్ పట్టా రద్దు చేయాలని, సాగు చేసుకోవడానికి ఇచ్చిన భూమిని ప్లాట్ లు వేసి అమ్ముతున్నా పసుపులేటి రామక్రిష్ణ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో ఎన్నో తప్పులు చేసాడని అందుకే మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దగ్గరకు రానివ్వడం లేదన్న విషయం గిడ్డి ఈశ్వరమ్మ గుర్తు పెట్టుకోవాలని ఆయన హితువు పలికారు.

# రంగురాళ్ల వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి

- కొంతమంది రంగురాళ్ల వ్యాపారులు మాకు హోం మినిస్టర్,సభాపతి ,పై లెవెల్ అధికారుల అండదండలు ప్రచారం
- చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 16 :**-రంగురాళ్ల వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య డిమాండ్ చేశారు.అమాయక గిరిజనులకు ప్రలోభాలకు లోను చేసి రంగురాళ్ల తవ్వకాలకు ప్రోత్సహిస్తున్న గిరిజనేతర రంగురాళ్ల వ్యాపారులపై పిడి యాక్టు పెట్టి అక్రమం గా సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలని కోరారు.ఈరోజు అధికారులు ఎన్ని బెస్ క్యాంపు పెట్టి సిబ్బందిని కాపలా పెట్టినా సిబ్బందిని కూడా ప్రలోభాలకు లోను చేసి యదాస్వేచ్ఛగా తవ్వకాలు జరిపిస్తున్నారు.ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడనే చందనంగా ఇక్కడ అధికారుల దోరణి ఉందనీ ఆయన అభిప్రాయపడ్డారు.ఈమధ్యనే సిగినాపల్లి రంగురాళ్ల క్యారీ లో తవ్వకాలు జరిగి సుమారు ఆరు కోట్ల వ్యాపారం జరిగిందనీ సోషల్ మీడియా లో అల్ చల్ అవుతున్నా అధికారులు మాత్రం సంబంధించిన వ్యాపారాల పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాని అనేక అనుమానాలకు దారి తీస్తుందనీ అన్నారు.ఈరోజు సిగినాపల్లి రంగు రాళ్ళ క్యారీ లో వ్యాపారుల దందా చాలా ఎక్కువ గా జరుగు తుందనీ దానిని అడ్డు కట్ట వేయవలసిన అధికారులు సోద్యం చూస్తున్నారనీ దీన్నిబట్టి అధికారులు,వ్యాపారులు కుమ్మక్కై ఈ దందా జరిపిస్తున్నారనీ దుయ్యబట్టారు.సిగనాపల్లి క్యారీ లో జరిగిన దందా అంతా సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతోంది అని అన్నారు.కొంతమంది రంగురాళ్ల వ్యాపారులు మాకు హోం మినిస్టర్,సభాపతి ,పై లెవెల్ అధికారుల అండదండలు ఉన్నాయని మాకెవరూ ఏమి చేయలేరని బహిరంగం గా చెప్పుకొని తిరుగుతున్నారనీ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంతో శ్రమకోర్చి రంగురాళ్లు తవ్విన గిజనులకు వేళ్ళలో ముట్టజెప్పి వ్యాపారులు మాత్రం కోట్లకు పడగెత్తున్నారనీ అన్నారు.గిరిజనుల అమాయకత్వన్నీ ఆసారా చేసుకొని చింతపల్లి లో కొంతమంది రంగురాళ్ల వ్యాపారులు కోట్లు సంపాదిస్తున్నారనీ అలాంటి వారి పై పిడి యాక్టు పెట్టి వారు అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు.గతం లో రంగురాళ్ల తవ్వకాల్లో చాలా మంది గిరిజనులు చనిపోయారనీ ఈరోజు వారి కుటుంబాలు వీది పడ్డాయనీ ఆవేదన వ్యక్తం చేశారు.రంగురాళ్ళ తవ్వకాల్లో నష్ట పోయింది గిరిజలే, కోట్లకు పడగెత్తేది గిరిజనేతర వ్యాపారులు.రంగురాళ్ళ వ్యాపారం అరికట్టలంటే గంజాయి వ్యాపారులపై పెట్టె కేసులు పెట్టాలని అప్పుడే రంగురాళ్ల తవ్వకాలు కొంతైనా అడ్డుకట్ట వేయచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రంగురాళ్ల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## కోటి సంతకాల ఉద్యమం ప్రజా తీర్పు

- కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 16 :**జిల్లా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ఉద్యమ వ్యాన్ ర్యాలీ ఘన విజయం సాధించిందని విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ ఉద్యమం ద్వారా కూట మి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా బయటపడిందన్నారు.మంగళవారం 35వ వార్డు అధ్యక్షుడు అలుపున కనకరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన కోటి సంతకాల సక్సెస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీపీపీ విధానాల పేరిట లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపిం చారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలను ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూ, పేదలకు ఉచిత వైద్యం దూరం చేయాలనే లక్ష్యంతో పాలన సాగిస్తోందన్నారు.ప్రైవేటీకరణ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మో హన్ రెడ్డి కోటి సంతకాల ఉద్యమానికి పిలుపు నిచ్చారని చెప్పారు. తుపాను, వర్షాలు వచ్చిన ప్పటికీ ఈ ఉద్యమం ఎక్కడా ఆగలేదని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఉద్యమం ఉధృతంగా సాగిందన్నారు.పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే సంక ల్పంతో వైఎస్ జగన్ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని,ఆ అభి వృద్ధి ఫలితాల క్రెడిట్‌ను దెబ్బతీయాలనే ఉద్దే శంతో చంద్రబాబు ప్రభుత్వం వాటిని అడ్డుకుంటోందని విమర్శించారు. విశాఖలో జీవీఎంసీ నుంచి మద్దిలపాలెం వరకు నిర్వహించిన భారీ వ్యాన్ ర్యాలీ ప్రజల నాడిని ప్రతిబింబించింద న్నారు.ఇకపై కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ మరింత ఉధృతంగా పోరాటం చేస్తుంద ని, జగన్ పిలుపు మేరకు ప్రజల పక్షాన నిలబ డతామని వాసుపల్లి స్పష్టం చేశారు.జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి:

కోటి సంతకాల ఉద్యమం సక్సెస్ తరహాలోనే ఈ నెల 21న వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిం చాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చా రు. ఇచ్చిన మాటకు కట్టుబడి పాలించిన ఏకైక నాయకుడు జగనన్నేనని పేర్కొన్నారు. సంచల నాత్మక నిర్ణయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపి, పేద%-%మధ్యతరగతి ప్రజలకు న్యా యం చేసిన పార్టీ వైసీపీ మాత్రమేనని అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావాల న్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రతి కార్య కర్త అంకితభావంతో పనిచేయాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్ద కాలపు నిరీక్షణకు రహదారి సుగమం: తీరిన ప్రజల కష్టాలు

- రోడ్డు పనులను పర్యవేక్షించిన రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. డిసెంబర్ 16:**ఎన్నో ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన ఆ కల నేడు సాకారమైంది. పాలకులు మారినా, ఏళ్లు గడిచినా అడుగు ముందుకు పడని కీలక ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పది కాలాల పాటు ప్రజలు ఎదురుచూసిన నిరీక్షణకు తెరదించుతూ, ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో పనులకు లైన్ క్లియర్ అయ్యింది.

తాడేపల్లిగూడెం ప్రధాన రహదారి తణుకు నుండి ఏలూరు వైపు వెళ్లాలన్న బైక్ సాక్షి దగ్గర నుండి బాదంపూడి నయారా పెట్రోల్ బంక్ వరకు రోడ్డు ప్రధాన రహదారి రోడ్డు పనులను మంగళవారం తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పర్యవేక్షించారు. గత

11 సంవత్సరాలుగా గోతులుమయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

తాడేపల్లిగూడెం ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద ఉల్లి మార్కెట్ దాంతోపాటు వాణిజ్య రంగం ముందుండడంతో అనేక ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ ఎక్కువగా జరుగుతుంది, వందలాది లారీలు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి ఎగుమతులు దిగుమతులు జరుపుకునే తాడేపల్లిగూడెం రహదారి

అనేక యాక్సిడెంట్లు అయ్యి చాలామంది చనిపోవడం జరిగింది.

తాడేపల్లిగూడెం నుండి చుట్టుపక్కల పల్లెల నుండి హైదరాబాదు వైజాగ్ వెళ్లాలంటే విద్యార్థులు బైపాస్ రోడ్డు లోకి వెళ్లి రాత్రిపూట బస్సులు ఎక్కవలసిన పరిస్థితి బస్సులు తాడేపల్లిగూడెం లోపలికి రాకపోవడంతో విద్యార్థుల సైతం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. బొలిశెట్టి శ్రీనివాస్ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే నందుకు అసెంబ్లీలో రహదారి గురించి లేవనెత్తారు సీఎం చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ స్పందించి నిధులు సెక్షన్ చేశారు. ఆ భాగంగా రోడ్డు రోడ్డు కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చొరవ తీసుకుని ఆయన మధ్య హామీ ఉండి నేను హామీ అని చెప్పి రోడ్డు వేయిస్తున్నారు. రహదారి పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు.

## ఖరీఫ్ లో ధాన్యం సేకరణలో రికార్డు రైతులకు వేగంగా చెల్లింపులు

- జేసీ మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:** తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ధాన్యం సేకరణ విజయవంతంగా కొనసాగుతోందని సంయుక్త కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా ఇంతవరకు జిల్లాలో 42,977 రైతుల నుండి 770.74 కోట్ల రూపాయల విలువ చేసే 3,25,345 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించటం జరిగిందన్నారు.

జిల్లాలో 37,308 రైతులకు రూ.659.76 కోట్లను చెల్లించటం జరిగిందని, వీటిలో 85 శాతం చెల్లింపులు 24 గంటల లోపే రైతుల ఖాతాల్లో జమయ్యాయని సంయుక్త కలెక్టర్ తెలిపారు. మిగిలిన రూ.110.99 కోట్లను తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు తమ ధాన్య విక్రయంలో ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ : 83094 87151 ను సంప్రదించాలని సూచించారు.

రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిబద్ధతతో చర్యలు తీసుకుంటోందని జేసీ మేఘ స్వరూప్ తెలిపారు. గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు వంటి మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో 212 ధాన్య సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరలకు నష్టపోకుండా, ప్రభుత్వ సేకరణ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో ఖరీఫ్ 2025-26



సీజన్‌లో 16 డిసెంబర్ 2025 నాటికి 3,96,854 రైతుల నుండి 25.04 లక్షల మెట్రిక్ టన్ను ల ధాన్యాన్ని రూ.5,938.20 కోట్ల విలువకు సేకరించటం జరిగిందని తెలిపారు. 3,79,538 రైతులకు రూ.5,682.77 కోట్లను చెల్లించటం జరిగిందని, వీటిలో 97 శాతం చెల్లింపులు 24 గంటల లోపే పూర్తయ్యాయని పేర్కొన్నారు.

## గురుకుల విద్యార్థుల జంబోరి విజయం - రాష్టానికి గర్వకారణం.



- జాతీయస్థాయిలో ఏపీకి మూడవ స్థానం.
- 13 విభాగాల్లో అవార్డుల పంట.
- మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన మంత్రి డోలా.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు లక్నోలోని జంబొరిలో సాధించిన విజయం రాష్టానికి గర్వకారణం అని సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ బి. రాజారావు స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు మంత్రి డోలా ను సచివాలయంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి వాటిలో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయి అన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన జంబొరిలో దేశవ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్ లో పాల్గొన్నరని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల చెందిన 56 మంది విద్యార్థులు పాల్గొని 9 విభాగాల్లో అవార్డులు సాధించారన్నారు, గురుకుల పాఠశాల సాధించిన విజయంతో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి మూడవ స్థానం లభించింది. అన్నారు కృషి పట్టుదలతో విద్యార్థులు సాధించిన అవార్డులు రాష్టానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంచుకున్న రంగంలో విజయం సాధించేందుకు కృషి పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్విని చేసుకుని నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు.విద్యార్థుల జంబోరి విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ రాజారావును, ఉపాధ్యాయులను మంత్రి డోల అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్, జాయింట్ కార్యదర్శి రూపావతి, స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్" పేరిట వృద్ధుల నుంచి రూ.99 లక్షలు దోపిడీ

- అంతర్రాష్ట్ర సైబర్ నేరస్థుడి అరెస్ట్
- భీమవరం వన్ టౌన్ పోలీసుల కీలక విజయం

**భీమవరం, నవంబర్ 16 (పెన్ ఫోర్ స్టేట్ బ్యూరో):**
దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న "డిజిటల్ అరెస్ట్" మరియు "మనీ మ్యూల్ ఖాతాలు" మోసాలకు చెక్ పెడుతూ పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు కీలక విజయాన్ని సాధించారు. భీమవరం వన్ టౌన్ పోలీసులు మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర సైబర్ నేరస్థుడిని అరెస్ట్ చేశారు.

భీమవరం ప్రాంతానికి చెందిన వృద్ధ దంపతులను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు, తాము పోలీస్ మరియు సీబీఐ అధికారులమని నటిస్తూ సుప్రీం కోర్టు నకిలీ అరెస్ట్ వారెంట్లు చూపించి, వారి పిల్లలకు జైలు శిక్ష పడుతుందని బెదిరించారు. బాధితులను నెలల తరబడి 24 గంటలు వీడియో కాల్ పర్యవేక్షణలో ఉంచి తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసి, వారి జీవిత పొదుపు సుమారు రూ.99 లక్షలను కాజేశారు.

అరెస్టయిన నిందితుడు

ప్రీతమ్ ధర్మేంద్ర మౌర్యా (19), తండ్రి ధర్మేంద్ర సోవరన్ మౌర్యా.
చిరునామా: హౌస్ నెం.170, హరి ఓం చావల్, సంతోష్ భవన్, మహురా బాల విద్యాలయం సమీపం, నలసోపారా ఈస్ట్, వసాయి, థానే జిల్లా, మహారాష్ట్ర.

నిందితుడి పాత్ర

నిందితుడు టెలిగ్రామ్ ద్వారా సైబర్ నేరగాళ్లతో సంబంధాలు కొనసాగిస్తూ, వారికి సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్లు) సమకూర్చినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల నుంచి దోచుకున్న మొత్తంలో రూ.12 లక్షలు ఇతను సమకూర్చిన కోటక్ మహీంద్రా బ్యాంక్ ఖాతాలోకి మళ్లించినట్లు విచారణలో వెల్లడైంది.

పోలీసుల అభినందనలు

ఈ కేసును చాకచక్యంగా చేధించి నిందితుడిని అరెస్ట్ చేసిన భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు, ఎస్సైలు కె. మోహన వంశీ, బి.వై. కిరణ్ కుమార్, ఎస్.వి.వి.ఎస్. కృష్ణాజీ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసుల హెచ్చరిక

ఇతరులకు బ్యాంకు ఖాతాలు అద్దెకివ్వడం తీవ్రమైన నేరమని, దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని పోలీసులు హెచ్చరించారు. వీడియో కాల్స్ ద్వారా అరెస్ట్ చేస్తామని బెదిరింపులకు గురిచేస్తే నమ్మవద్దని, సైబర్ మోసాలపై వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.




## దారపల్లిలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

- మరమ్మతులకు గురైన వాటర్ ట్యాంక్ మోటర్, ట్యాంకు పరిశీలిన.
- టిడిపి మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 16.** మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ దారపల్లి గ్రామంలో నీటి సమస్యపై మండల ప్రజా పరిషత్ అధికారి కే ధర్మారావుతో కలిసి పరిశీలించామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ(సంధ్య) అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ.. దారపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా మంచినీటి మోటర్ మరమ్మతులు గురి కావడంతో గ్రామస్తులు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారన్నారు. దీంతో గ్రామంలో పర్యటించామని, వాటర్ ట్యాంకును మరమ్మతులు చేపట్టి వినియోగంలోనికి తీసుకువచ్చుటకు కృషి చేస్తామన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో తో చర్చించానని, త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిడిఓ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు కిల్లో బలరాం, పంచాయతీ అభివృద్ధి అధికారి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో వైభవంగా ధనుర్మాస ప్రారంభోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయం

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 16:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వేకువజామున ధనుర్మాస ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ధనుర్మాస ఆరంభాన్ని పురస్కరించుకుని గౌతమీ గోదావరి నది జలాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్త విధానంలో విశేష పూజలు, ఆరాధనలు చేపట్టారు.

ఆలయ వసంత మండపంలో అష్టోత్తర నిత్య కల్యాణం పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజామునుంచే భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిత్య అన్నదాన పథకానికి పలువురు భక్తులు విరాళాలు సమర్పించి స్వామివారి సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, బాలాజీ నగర్‌కు చెందిన చి. శ్రీనాథు, శ్రీరామ్, కిరణ్ కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన పథకానికి రూ.64,000 విరాళంగా అందించారు.విరాళం అందించిన భక్తులను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు

## పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటిన అర్జి బాలకృష్ణకు కమిషనర్ అభినందనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:**ఏషియన్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్–2025లో కాంస్య పతకాన్ని సాధించిన అర్జి బాలకృష్ణకు కమిషనర్ రాహుల్ మీనా అభినందనలు తెలిపారు. రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన అర్జి బాలకృష్ణ మున్సిపాలిటీలో సిల్ట్ పనులు చేసుకుంటూనే, టర్కీలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటాడు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో బాలకృష్ణను కమిషనర్ ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, అర్జి బాలకృష్ణ 74 కేజీల విభాగం స్క్వాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఇది గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో బాలకృష్ణ మరిన్ని ప్రపంచ పోటీలలో పాల్గొని విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ వినూత్న, శానిటరి సూపర్ వైజర్ శ్రీనివాస్, శానిటరి ఇన్స్‌పెక్టర్ ధనరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయి నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి.

- ఘనంగా 54 వ కార్గిల్ విజయ దివాస్.
- రాష్ట్ర విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**
విద్యార్థి స్థాయి నుంచే విద్యలో నైపుణ్యం తోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెంటపాడు మండలం అలంపురం గ్రామంలోని
టి బి ఆర్ సైనిక్ స్కూల్ లో 54 వ కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు రాత్రి పగలు అనే తేడా లేకుండా సేవ చేస్తున్న సైనికులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తితో పెంచాలని కోరారు, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యంతో పాటు ఎన్సిసి స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి వాటిలో శిక్షణ పొందాలన్నారు సైనికుడు ఏ హోదాలో ఉన్నా ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. భారతదేశం వైపు కన్నెత్తి చూసేందుకు సైతం భయభ్రాంతులకు గురవుతున్న శత్రు దేశాలకు భారతదేశ సైన్యం ఎదురు నిలుస్తుందని దీనికి కారకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు తిరుగులేని శక్తిగా నిలిచారని అన్నారు. టి బి ఆర్ వంటి సైనిక్ స్కూల్ ద్వారా భారత సైన్యంలో సేవలు అందించేందుకు ఎన్నికైన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. దేశం లోపల ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే దేశం నలువైపులా సైన్యం కాపలా ఉండాలని అన్నారు. అంతటి త్యాగం చేసిన సైన్యంలో చేరి దేశభక్తిని చాటాలని అన్నారు. నియోజకవర్గంలో మిలటరీ మాధవరం గ్రామం నుండి అనేకమంది సైన్యంలో చేరి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం ఎమ్మెల్యేగా తాను గర్వపడుతున్నానని అన్నారు. అత్యున్నత స్థాయి అధికారికి దక్కే గౌరవాన్ని దేశ సైనికునికి ప్రతి పౌరుడు ఇవ్వాలని తెలిపారు. టిబిఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ టి. బోగేశ్వరరావు తమ పాఠశాలలో శిక్షణ పొంది అగ్ని వీర్ లో ఎంపిక అయ్యి సైనికులుగా శిక్షణ పొందడం పద్మావతిఅభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైనిక విన్యాసాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపాల్ సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు ని కలిసిన డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డ్రా. కె ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డా. కె. ధనుంజయరావు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ కింజరాపు అచ్చెం నాయుడు ని విజయవాడ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్చం అందచేసి , రాష్ట్ర ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి అప్పగించిన భాద్యతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. నూతన సంవత్సరంలో విశ్వవిద్యాలయం సందర్శించాలని శ్రీ అచ్చెం నాయుడు ని ఆహ్వానించారు.
ఈ సందర్భంగా గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు అధ్యరియంలో స్వర్ణాంధ్ర విజన్ – 2047 సాధనే లక్ష్యంగా పనిచేయాలని, ఆదేశించారు .

## ఏసీబీ అధికారులమని బెదిరించి సబ్-రిజిస్ట్రార్ నుంచి రూ.2 లక్షలు కాజేసిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠా అరెస్ట్

**భీమవరం, డిసెంబర్ 16 (పెన్ పవర్):**
ఏసీబీ అధికారులమని బెదిరించి మొగల్తూరు సబ్–రిజిస్ట్రార్ వద్ద నుంచి రూ.2 లక్షలు దోచుకున్న అంతర్రాష్ట్ర సైబర్ ముఠా సభ్యులను పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను విజయవాడలో పట్టుకుని వారి వద్ద నుంచి రూ.85,000 నగదు, 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
నర్సాపురం డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీమతి డా. జి. శ్రీవేద గారు కేసు వివరాలను వెల్లడించారు.
కేసు పూర్వాపరాలు
మొగల్తూరు సబ్–రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీ సబ్బితి శ్రీనివాస్ గారికి 12-11-2025న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము విజయవాడ ఏసీబీ హెడ్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన బాధితుడు వారు సూచించిన ఫోన్ పే నంబర్లకు విడతలవారీగా రూ.2,00,000 పంపించారు.
తరువాత మోసపోయినట్టు గ్రహించిన బాధితుడు మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, జఠీ.చీశీ.254/2025 ఖ/o 204, 318(4), 308(2) దీచీూ మరియు ×ు-ూాష్ సెక్షన్ 66(%ఙ%) కింద కేసు నమోదు చేశారు.
దర్యాప్తు ౘ అరెస్ట్
జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీమ్ అస్మి, ఐపీఎస్., ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీమతి జి. శ్రీవేద గారి ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బ్యాంక్ లావాదేవీల విశ్లేషణ, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించిన పోలీసులు 16-12-2025 అర్ధరాత్రి 12:30 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ పార్శిల్ ఆఫీస్ సమీపంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.




అరెస్టయిన నిందితులు
1. నూతేటి జయ కృష్ణ (33) -అనంతపురం జిల్లా
2. వడ్డె రామాంజనేయులు (64) – అనంతపురం జిల్లా
3. వనిత రామాంజనేయులు (37) – చిక్కమగళూరు, కర్ణాటక
4. తరుణ్ పి (20) – చిక్కబళ్లాపూర్, కర్ణాటక

స్వాధీనం చేసుకున్న వస్తువులు
నగదు: రూ.85,000
కీప్యాడ్ ఫోన్లు: 5
స్మార్ట్ ఫోన్లు: 4

నేర విధానం
నిందితులు తమ బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు 'మనీ మ్యూల్ అకౌంట్లు'గా అందించి కమీషన్ తీసుకుంటూ ఈ మోసాలకు సహకరించినట్లు విచారణలో వెల్లడైంది.
అభినందనలు
ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన నర్సాపురం రూరల్ సీఐ శ్రీ జి. దుర్గాప్రసాద్, మొగల్తూరు ఎస్ఐ శ్రీ జి. వాసు, డబ్ల్యుఎస్ఐ వై. నాగలక్ష్మి, సిబ్బంది నాగేంద్రబాబు, పుల్లారావు, సుబ్రహ్మణ్యం, దేవానంద్, శివ దుర్గాప్రసాద్, హెూంగార్డ్స్ శ్రీనివాసు, హేమంత్ కుమార్‌లను జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీ శ్రీ వి. భీమరావు గారు ప్రత్యేకంగా అభినందించారు.

## వైద్యం కోసం వెళుతూ అనంతలోకాలకు





- రోడ్డు ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి.
- వెలిచెరులో విషాదం.

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ ,16**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్రేయపురం మండల వెలిచేరు గ్రామానికి చెందిన తుర్లపాటి శశి కుమార్ అనారోగ్య రీత్యా విశాఖపట్నం వైద్యం నిమిత్తం కారుపై వస్తుండగా 16 నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి గ్రామ శివారు వచ్చేసరికి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తల్లి తుర్లపాటి తులసి(49) అక్కడికక్కడే మృతి చెందగా తొర్లపాటి శశి కుమార్ (27) వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
వెలిచేరులో విషాదఛాయలు
కూలి పనికి వెళితే గాని కడుపు నిండని బ్రతుకులు వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.
తల్లి తండ్రి చిన్న కుమారుడు కష్టపడి కూలి పనికి వెళ్లి వెళ్లి పొట్ట నింపుకోవడంతోపాటు శశి కుమార్ వైద్యం నిమిత్తం కష్టపడిన డబ్బులను దాచుకుని వైద్యం చేస్తున్నారు. ఆ నేపథ్యంలోనే వైద్యం చేయించేందుకు విశాఖపట్నం వెళుతుండగా విధి పగ పట్టిందా భగవంతుడు కన్ను ఎర్ర చేశాడా అన్నట్లు రోడ్డు ప్రమాద రూపంలో రోడ్డు ప్రమాద రూపంలో రెండు నిండు ప్రాణాలు తీసుకుపోయిందని గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలవిస్తున్నారు. ఒకే కుటుంబంలో రెండు నిండి ప్రాణాలు బలి కావడం తండ్రీ కొడుకు వీధిని పడ్డం గ్రామస్తులను కలిసి వేస్తోంది. చివరికి ఆదదిక్కు లేని ఇల్లుగా మారిందని వాపోతున్నారు. తల్లి కొడుకుల మృతితో ఆ కుటుంబం రోడ్డుపైనే

## ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపుకు భారీ స్పందన...



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్16:** మండల కేంద్రమైన అడ్డతీగల లో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో, ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ నేతృత్వంలో జీఎస్ఎల్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మంగళవారం వారపు సంత కావడంతో అధిక సంఖ్యలో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల వారు ఈ మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, కంటి సమస్యలు ఇతర సమస్యలతో బాధపడేవారు డాక్టర్ సలహాతో పరీక్షలు చేయించుకుని, ఉచితంగా పరీక్షలు మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల టిడిపిమండల అధ్యక్షులు జర్త. వెంకట రమణారెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి జారగడ్డ. మాణిక్యాలరావు, కార్యనిర్వహణ కార్యదర్శి అట్టా. శ్రీను, ఎక్స్ క్లస్టర్ జజ్జువరపు. శ్రీనివాస్ చౌదరి, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మడకం. పైడి దొర గురుకుల పాఠశాల చైర్మన్ బచ్చుల. రాధాకృష్ణమూర్తి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈరోజు. స్వప్న కుమారి, బిజెపి మండల అధ్యక్షులు కురసం. రాజబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టూల్స్‌పై ఎఫ్డిపి ప్రారంభం

**ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు శ్రీకారం**

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 16 :**గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో సైబర్ క్రైమ్ దర్యాప్తు రంగంలో అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్డిపి) సోమవారం ప్రారంభమైంది.
"సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టూల్స్: ఎ ప్రాక్టికల్ అప్రోచ్ యూజింగ్ ఎన్కేస్ ఫోరెన్సిక్ అండ్ సెల్లెబ్రైట్ " అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని పరిశ్రమ నిపుణుల సహకారంతో స్కూల్ ఆఫ్ సైన్సెస్ – ఫోరెన్సిక్ సైన్స్ విభాగం నిర్వహిస్తోంది.
ఈ కార్యక్రమానికి ప్రో–వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డాక్టర్ ఎ. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు స్కూల్ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ డీన్ శ్రీ విలాస్ అనిల్ చవాన్, థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ శ్రీ ప్రబింద్ కుమార్, అదే సంస్థకు చెందిన డిజిటల్ ఫోరెన్సిక్స్ అనలిస్ట్ శ్రీ నవీన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ పి.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
సభను ఉద్దేశించి డాక్టర్ ఎ. రమేష్ మాట్లాడుతూ, రియల్ టైమ్ కేస్ సాల్వింగ్ సెషన్లు, హ్యాండ్స్–ఆన్ శిక్షణ ద్వారా అధ్యాపకులకు



ఆచరణాత్మక అనుభవం కలుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తులో కీలకమైన ఎన్కేస్ ఫోరెన్సిక్, సెల్లెబ్రైట్ వంటి ఆధునిక సాధనాలపై ప్రత్యక్ష అవగాహన ఈ ఎఫ్డిపి ద్వారా లభిస్తుందని చెప్పారు.
ఈ కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పరిశోధనలో అధ్యాపక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగంలో బోధన, పరిశోధనలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అసోసియేట్ డీన్ విలాస్ అనిల్ చవాన్ తెలిపారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని కలిసి వైస్ ఛాన్సలర్ డ్రా. కె. ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డా. కె. ధనుంజయరావు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్చం అందచేసి , రాష్ట్ర ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి అప్పగించిన భాద్యతలకు కృతజ్ఞతలు తెలియచేసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యాన విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని అభివృద్ధి పదం లో నడవాలి అని కోరారు.

## సదరం సర్టిఫికెట్ పొందిన వారికి సహాయ పరికరాలు...

- నాలుగు మండలాల నుండి సమగ్ర శిక్ష క్యాంపుకు హాజరైన వికలాంగులు
- ఐ ఈ కోఆర్డినేటర్ కొమ్మ భాస్కర్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష క్యాంపు

**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 16.**అంగవైకల్య సమస్యను ఎదుర్కొంటున్న విద్యార్థిని, విద్యార్థులు,చిన్నారుల కోసం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాల నందు పాడేరు నుండి ఐ ఈ కోఆర్డినేటర్ కొమ్మ భాస్కరరావు ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష క్యాంపు నిర్వహించారు.భాస్కరరావు మాట్లాడుతూ విలీన మండలాలలో అంగవైకల్యంతో బాధపడుతు, సదరం సర్టిఫికెట్ పొంది ఉన్న వారికి సహాయ పరికరాలు ఇవ్వడం కోసం ఎస్ ఎస్ మెంట్ క్యాంపు నిర్వహించామని తెలిపారు.అన్ని అర్హతలు ఉండి ఎవరికి ఏ సహాయ పరికరం అవసరము వాళ్లను గుర్తించి వారికి సహాయ పరికరాలు ఇస్తామని అన్నారు.ఏఎల్ఐ ఎంసిఓ( ఆర్టిఫిషియల్ లిమ్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సెంట్రల్ గవర్నమెంట్ వారి సహాయంతో వికలాంగులకు సహాయ




పరికరాలను అందించడం జరుగుతుందన్నారు.నాలుగు మండలాల నుండి సమగ్ర శిక్ష క్యాంపుకు 50 మంది వికలాంగులు హాజరయ్యారని తెలిపారు. ఏఎల్ఐఎంసిఓ ప్రొఫెషనల్ ప్రియా,రితిక్ తివారి,ఆర్ శ్యాంసుందర్ బాబు,నాలుగు మండలాల ఐ ఈ రిసోర్స్ టీచర్స్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్,నాలుగు మండలాల ఆయాలు,వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తాతపూడి వెంకటేశ్వరరావుకు పిహెచ్.డి. అవార్డు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల పిఆర్ గవర్నమెంట్ కళాశాల నుండి మొట్టమొదటి పిహెచ్.డి. అవార్డును తాతపూడి వెంకటేశ్వరరావు వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ నుంచి అందుకున్నారు. మంగళవారం యూనివర్సిటీలో వీసీ ప్రసన్నశ్రీ తాతపూడి వెంకటేశ్వరరావుకు అవార్డు పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ కాకినాడలోని పిఆర్ గవర్నమెంట్ కాలేజ్ జువాలజీ విభాగం నుండి వెంకటేశ్వరరావు పార్ట్ టైం పిహెచ్.డి. పూర్తి చేశారని చెప్పారు. "ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ బే లోని స్టేబుల్ కార్బన్ (8సి), నైట్రోజన్ ఎన్ ఐ సోటోపిక్ సిగ్నేచర్స్ ఆఫ్ పార్టిక్యులేట్ ఆర్గానిక్ మ్యాటర్, జూప్లాంక్టన్ విశ్లేషణ" అనే అంశంపై పిహెచ్.డి. చేశారని అన్నారు. కాకినాడ బె లోని 11 స్టేషన్స్ లో మూడు సంవత్సరాల పాటు పరిశోధన చేసి డెల్టా ఎన్ బై డెల్టా సి కార్బన్ నైట్రోజన్ ఐసోటోస్ స్టడీస్ ద్వారా ట్రాఫిక్ డైనమిక్స్ పుడ్డు ఎనర్జీ లెవెల్స్ ఎలా ట్రాన్స్ఫర్ జరుగుతాయి అనేదానిపై పరిశోధన పూర్తి చేశారని చెప్పారు. జువాలజీ విభాగ అధ్యాపకులు డా. ఎన్ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పిహెచ్.డి. పూర్తి చేశారని తెలిపారు.



రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి, ప్రిన్సిపాల్ డా పి విజయనిర్మల వెంకటేశ్వరరావును అభినందించారు.

# దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండించిన ఎం.ఆర్.పి.ఎస్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 16:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) తీవ్రంగా ఖండించింది.

1987–88 సంవత్సరాలలో చెట్టు-పట్టా పథకం ద్వారా తొమ్మిది మంది మాదిగ లబ్ధిదారులకు జీవనోపాధి నిమిత్తం ఒక్కొక్కరికి 60 మొక్కల చొప్పున మంజూరు చేసినట్లు ఎం.ఆర్.పి.ఎస్ నేతలు తెలిపారు. అయితే ఇటీవల ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఇరిగేషన్ అధికారులు క్రేన్ సహాయంతో లబ్ధిదారుల మొక్కలను తొలగించారని ఆరోపించారు.అదే ప్రాంతంలో అగ్రకులాలకు చెందిన వారు మొక్కలు, పాకలు వేసుకున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకోకపోవడం వివక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల పేరుతో మాదిగ లబ్ధిదారుల చెట్లను మాత్రమే తొలగించడం అన్యాయమని ఎం.ఆర్.పి.ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది.గతంలో అమలాపురం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ సమక్షంలో ఇరిగేషన్ అధికారి లబ్ధిదారులు కొత్త మొక్కలు వేసుకోవచ్చని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు పాతవి-కొత్తవి అన్న తేడా లేకుండా తొలగించడం దుర్మార్గమని విమర్శించారు.

ఈ విషయమై లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆత్రేయపురం ఇరిగేషన్ జేఈకి వినతిపత్రం అందజేయగా, పై అధికారులకు నివేదిక ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు మాదిగ మాట్లాడుతూ, వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద క ృష? మాదిగ ఆదేశాల మేరకు న్యాయం జరగకపోతే ధర్నాలు, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ మాదిగ, ఎం.ఎస్.పి నియోజకవర్గ ఇంచార్జ్ కాపా నాగరాజు మాదిగ, సీనియర్ నాయకులు ముప్పిడి రాజు, రాచర్ల అరుణ్, కొడమంచిలి చిరంజీవి, యారగడ్డ మమ్ము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకుల మృతి

* గుర్తు తెలియని వాహనాన్ని వెనుక నుంచి ఢీకొన్న కారు



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 16:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో మల్లేపల్లి గ్రామ శివారున జాతీయరహదారిపై మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీకొన్న ప్రమాదంలో తల్లీకొడుకులు మ ృతి చెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన తొర్లపాటి తులసి, కుమారులు శశికుమార్, సంజయ్, కుటుంబీకులు వీరాస్వామి, అప్పారావు ఐదుగురు కారులో శశికుమార్ కి అనారోగ్యంగా ఉండడంతో స్వగ్రామం నుంచి వైజాగ్ చికిత్స నిమిత్తం తీసుకెళ్తు న్నారు. అయితే మంగళవారం తెల్లవారుజామున మల్లేపల్లి గ్రామశివారునకు వచ్చేసరికి గుర్తుతెలియని వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో తొర్లపాటి తులసి(49) సంఘటన స్థలంలో మ ృతిచెందగా తీవ్ర గాయాలపాలైన శశికుమార్(27) రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మ ృతిచెందాడు. సంజయ్, వీరాస్వామి, అప్పారావుకు గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జగ్గంపేట సిఐ వైఆర్ కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిస్థితి పరిశీలించారు. తులసి మ ృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. దీనిపై ఎస్ఐ శివ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులకు అన్న ప్రసాదం



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 16**

గండేపల్లి మండలం మల్లేపల్లి 16 నెంబర్ జాతీయ రహదారి ఆనుకొని వేంచేసియున్న అభయాంజనేయ స్వామి ఆలయ వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం కాకరపల్లి చంద్ర జ్ఞాపకార్థం వారి కుమార్తెలు రోహిణి, లోవ కుమారి, గౌరీ పార్వతి ఆర్థిక సహాయముతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపింది. అన్నదాన కార్యక్రమానికి అధి సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాద్ అన్న స్వీకరించారు.ద

# హ్యాకథాన్ పోటీల్లో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న ఏపీ నిట్ విద్యార్థులు.

* విద్యార్థులను అభినందించిన ఇంచార్జ్ డైరెక్టర్, రిజిస్ట్రార్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**ఇస్రో ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీల్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)కి చెందిన విద్యార్థుల బ ృందం అదుతే ప్రతిభను కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకోవటంతోపాటు రూ 50 వేల నగదు బహుమతిని అందుకుంది. 36 గంటలపాటు నిర్విరామంగా జరిగిన ఈ హ్యాకథాన్ పోటీలకు దేశంలోని ఐఐటీలు, ఎన్.ఐ. టీలు, పలు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పలు టీమ్ లు హాజరయ్యాయి. అయితే ఫైనల్ పోటీలకు 55 టీమ్ లు అర్హత సాధించాయి. ఇందులో ఏపీ నిట్ కు చెందిన దక్షిణ లోకోవర్స్ టీమ్ ఒకటి. ఈ టీమ్ లో మొహమ్మద్ నవీద్, బి.సంజయ్, జేకే సంతోష్, అరవ శివ తేజ సత్యశ్రీ, శ్రీహరి సతీష్, నిఖిత రెడ్డి సభ్యులుగా ఉన్నారు. వీరు ఇస్రో శాస్త్రవేత్తలిచ్చిన సమస్యకు, పరిష్కారాన్ని లూనాబాట్ – అటానామస్ నావిగేటింగ్ రోబో పేరుతో కంప్యూటర్లో సిమ్యులేషన్ చేయడంతోపాటు ప్రజంటేషన్ చేసి ఇస్రో శాస్త్రవేత్తలను మెప్పించారు. మూడో స్థానాన్ని దక్కించుకోవటంతోపాటు రూ 50 వేల నగదు బహుమతిని గుజరాత్ రాష్ట్ర మంత్రి రివాబా జడేజా చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి మెంటార్లుగా ఆచార్యులు డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ శ్రీ ఫణి క ృష? కర్రి, డాక్టర్ కార్తికేయ శర్మ వ్యవహరించారు. విద్యార్థులకు ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ వీరేశ్ కుమార్, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు వీరిని సూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని బహుమతులు గెలుచుకుని సంస్థ పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని వారు సూచించారు.

రోబో ప్రత్యేకతలిలా...

అంతరిక్ష యాత్రికులు వెళ్లలేని చంద్రమండలం వంటి ప్రదేశాలకు ఈ అటానామస్ నావిగేటింగ్ రోబోను పంపించవచ్చు. అక్కడ ఉషో?గ్రత, ఆక్సిజన్ ఉందో లేదో గుర్తించి ఆ సమాచారాన్ని తెలియజేస్తుంది. అడ్డంకులను ముందుగానే గుర్తించి సురక్షిత మార్గాలను వెతుక్కుని వెళ్తోంది. దారిని కనుక్కుని మ్యాప్ తనకు తానే తయారుచేసుకుంటుంది. ప్రమాదాలను ముందుగానే పసిగట్టి హెచ్చరికలను డాష్ బోర్డుకి పంపుతుంది. చిన్న చిన్న వస్తువులను గుర్తించి పట్టుకోవడానికి వీలుగా ఈ రోబోకు ఆర్మ్ ను కూడా అమర్చారు. సెన్సార్లు, కెమెరాలతో పాటుగా

ఆర్ఓఎస్2, గెజిబో సిమ్యులేషన్ సాఫ్ట్ వేర్ సహాయంతో నడిచేలా ఈ రోబో ను విద్యార్థులు తయారుచేయటం విశేషం.

# ఐక్య క్రిస్మస్ కూ అందరికి ఆహ్వానం...

పాస్టర్ సామ్యూల్ రాజు ఆధ్వర్యంలో

**కాత్రేనికోన పెన్ పవర్ 16:**పాస్టర్స్ ఫెలోషిప్ నిర్వహించు ఐక్య క్రిస్మస్ ఈ నెల 17 న అనగా,రేపు బుధవారం సాయంత్రం అరుగంటలకు కాత్రేనికోన ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఉన్న,త్సవటపల్లి నాగభూషణం ఖాళీ స్థలంలో నిర్వహించబడుతుందన్నారు.కాత్రేనికోన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అంబటి సామ్యూల్ రాజు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.ఈ క్రిస్మస్ వేడుకలో ముఖ్య వాక్యోపదేశకులుగా మన్నా చర్చ్ భీమవరం నుండి మోకా దేవదాసు,విజయవాడ నుండి డేవిడ్ పార్ల హాజరవుతారని తెలియచేసారు.ఈ క్రిస్మస్ వేడుకకు మండలంలో ఉన్నటువంటి క్రైస్తవ సమాజం అంతా హాజరై,దేవుని దీవెనలు పొందాలని నిర్వాహకులు కోరారు..




# ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:** కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల క్రీడా ప్రతిభకు వేదికగా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్ 2025 నేడు బొమ్మూరు లో ఘనంగా ప్రారంభమైంది. అతిథిగా హాజరైన రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి బెలూన్లు, పావురాలను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యకరమైన పోటీ భావనను, సమగ్ర వికాసానికి దోహదపడతాయని పేర్కొంటూ, పాల్గొన్న విద్యార్థులందరికీ శు భాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం విదేశీ విద్య కోసం కూడా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.మాత ృ భాషలో విద్యతో పాటు ఇంగ్లీష్‌ను అనుసంధాన భాషగా, జర్మన్, ఫ్రెంచ్ వంటి విదేశీ భాషలపై ప్రావీణ్యం సాధించాలని సూచించారు.

. గెలుపు -- ఓటములను సమానంగా స్వీకరించి, సోదరభావం చాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ క్రీడా పోటీలు రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం 18 న నిర్వహించనున్నారు.ఈ పోటీలలో మూడు జిల్లాల నుండి 25 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 500 మంది బాలురు, 220 మంది బాలికలు ఇండోర్, అవుట్‌డోర్ క్రీడా విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డా. బి.ఆర్. అంబేద్కర్ గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్, ప్రిన్సిపాల్ ఏ . మురళి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, మంగళగిరి కార్యదర్శి జి.వి. సత్యనారాయణ మూర్తి , ఏ.యూ. రీజియన్ ప్రాంతీయ సంయుక్త సాంకేతిక విద్యా సంచాలకులు జి.వి. రామచంద్ర రావు , ప్రిన్సిపాల్ మురళి, రూరల్ నాయకులు మత్స్యేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందూరి అప్పారావు, తలారి మూర్తి, నిమ్మలపూడి రామక ృష?, భీమరశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడలతోనే మానసిక ఆరోగ్యం

* రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 16:**భారతదేశ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారీ వాజ్ పేయి జన్మదినం పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం దేశమంతటా ఘనంగా నిర్వహిస్తున్న సంసాద్ ఖేల్ మహోత్సవం ఆటల పోటీలు లో భాగంగా మంగళవారం సీతానగరం మండలంలోని సీతానగరం హై స్కూల్ నందు క్రీడా మైదానంలో సంసాద్ ఖేల్ మహోత్సవం ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష? ముందుగా క్రీడా ప్రాంగణంలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఈ క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడా కారులను అభినందించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో సంసాద్ ఖేల్ మహోత్సవం నిర్వహిస్తుందన్నారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులకు సూర్తి, ఆరోగ్యం, మరియు సమిష్టి నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.మానసిక ఉల్లాసానికి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలనివిద్యార్థు లు చుదువుతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతా యని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం. భారతి, విద్యాశాఖ అధికారి స్వామి నాయక్, తాసిల్దార్ అంకం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సొసైటీ అధ్యక్షులు మట్ట వెంకటేశ్వరరావు, కాండ్రు శేఖర్,ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న,

కూటమి నాయకులు వలవల రాజా, ముత్యాల మహేష్, దాసరి రమేష్, గెద్దాడ త్రిమూర్తులు, మట్టాకాపు, తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో రాత్రి సమయాల్లో డ్రోన్ లతో ప్రత్యేక నిఘా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17**:తూర్పుగోదావరి జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రాత్రి సమయాల్లో డ్రోన్ లతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

రాత్రి సమయంలో జిల్లాలో అసాంఘిక శక్తులను, చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించ డం,పేకాట, ఈవిటీజింగ్, చైన్ స్నాచింగ్, జూదం తదితర నేరాల పై రాత్రి సమయాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంటుంది. ప్రత్యేకంగా పాడుపడిన ఇల్లు, అపార్ట్మెంట్ల మీద, నివాస గృహాల పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరుగుతుంది.



# కోకోనట్ ఆయిల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సాయికృష..



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 16:**ది కోనసీమ కోకోనట్ ఆయిల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అంబాజీపేటకు చెందిన పేరాబత్తుల సాయిక ృష? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబాజీపేటలో వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో కొబ్బరి నూనె వ్యాపారులు మంగళవారం సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా బిక్కిన వీరన్న, కార్యదర్శిగా కాసు వెంకట నాగేంద్ర, ఉపాధ్యక్షులుగా పాబోలు శ్రీనివాసరావు, ట్రెజరర్ బండారు దుర్గారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, అప్పన సతీష్, పత్తి చంటి, గెల్లి నాగేశ్వరరావు, నక్కా వెంకటేశ్వరరావు, తిక్కిరెడ్డి నాగు, నామన వెంకటేశ్వరరావు, పళ్ళ ఏడుకొండలు, గుడేలు శ్రీను, అప్పన త్రివిక్రమ గుప్త, కుప్పాల గౌరీ శంకర్, గోకవరపు చంద్రకాళేశ్వరస్వామి, సుంకర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య క్రిస్మస్ కూ అందరికి ఆహ్వానం...

పాస్టర్ సామ్యూల్ రాజు ఆధ్వర్యంలో

**కాత్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 16:**పాస్టర్స్ ఫెలోషిప్ నిర్వహించు ఐక్య క్రిస్మస్ ఈ నెల 17 న అనగా,రేపు బుధవారం సాయంత్రం అరుగంటలకు కాత్రేనికోన ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఉన్న,త్సవటపల్లి నాగభూషణం ఖాళీ స్థలంలో నిర్వహించబడుతుందన్నారు.కాత్రేనికోన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అంబటి సామ్యూల్ రాజు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.ఈ క్రిస్మస్ వేడుకలో ముఖ్య వాక్యోపదేశకులుగా మన్నా చర్చ్ భీమవరం నుండి మోకా దేవదాసు,విజయవాడ నుండి డేవిడ్ పార్ల హాజరవుతారని తెలియచేసారు.ఈ క్రిస్మస్ వేడుకకు మండలంలో ఉన్నటువంటి క్రైస్తవ సమాజం అంతా హాజరై,దేవుని దీవెనలు పొందాలని నిర్వాహకులు కోరారు...




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com